# సూర్య

www.suryaa.com

## రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్

మంగళవారం 6 ఆగస్టు 2024

పేజీలు : 11


## పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్‌లు వరం : ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 05) : సీఎం రిలీఫ్ ఫండ్‌లు పేదలకు వరమని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. నియోజకవర్గంలో అందరికీ ప్రభుత్వ పథకాలను అందేలా చొరవ తీసుకుంటున్నట్లు తెలిపారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని హైదర్‌షాకోట్ గ్రామానికి చెందిన మహ్మద్ మౌలానాకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన రూ. 54 వేల చెక్కును ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా చూస్తున్నట్లు వివరించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు వివరించారు. పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేఎంసీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి, బీజేఎంసీ మాజీ మేయర్ మహేందర్‌గౌడ్, కార్పొరేటర్లు శ్రీలత సురేష్‌గౌడ్, సాగర్‌గౌడ్, హైదర్‌షాకోట్ మాజీ ఉప సర్పంచ్ లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులు ఈదమ్మ గారి కృష్ణారెడ్డి తిదతరులు పాల్గొన్నారు.

### తాండూరు మార్కెట్ కమిటీ అభివృద్ధి కోసం

# అన్ని రకాలుగా అండగా ఉంటాం

▶▶ ఘనంగా జరిగిన ప్రమాణ స్వీకారం ▶▶ రైతుల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం ▶▶ మంత్రులు వెల్లడి





తాండూరు మేజర్ న్యూస్ (ఆగస్ట్ 05)ః తాండూరు మార్కెట్ కమిటి అభివృద్ధి కోసం అన్నీ రకాలుగా అండగా ఉంటాం అని రాష్ట శాసన సభ స్పీకర్ ప్రసాద్ కుమార్‌తో పాటు మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి లు పేర్కొన్నారు. తాండూరు పట్టణ సమీపంలోని కొడంగల్ రోడ్ మార్గంలో గల ఎస్ . వి. ఆర్. పంక్షన్ హల్ సోమవారం నాడు జరిగిన తాండూరు మార్కెట్ కమిటి కొత్త పాలక వర్గం ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి వారు హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ప్రభుత్వం ఎప్పుడు రైతులకు అండగా ఉంటుందని వారు పేర్కొన్నారు. మిగతా 3లో

## మండలంలో అట్టాహాసంగా ఆరంభమైన స్వచ్ఛదనం- పచ్చదనం

- ప్రజలు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, వివిధశాఖల అధికారులతో కలిసి గ్రామాలలో ర్యాలీలు
- ఆమనగల్లు పట్టణకేంద్రంలో ఆకట్టుకున్న మానవహారం
- స్వచ్ఛదనం - పచ్చదనం పెంపుకు ప్రతి ఒక్కరు పాటుపడాలని కోరిన ఎంపిడిఓ, మున్సిపల్ చైర్మన్‌లు



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (ఆగస్టు 05): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం తొలిరోజు ఆమనగల్లు మున్సిపాలిటితో పాటు మండలంలోని 13 గ్రామపంచాయతిలలో తొలిరోజు సోమవారం అట్టాహాసంగా ఆరంభమైంది. ఈనెల 9వరకు చేపట్టే ఈ కార్యక్రమంలో భాగంగా ఎంపిడిఓ కుసుమమాధురి, మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్యల ఆధ్వర్యంలో స్థానిక పాఠశాలల విద్యార్థులు, వివిధశాఖల అధికారులతో పాటు ప్రజలు, ప్రజాప్రనిధులతో కలిసి స్వచ్ఛదనం- పచ్చదనం పెంపు ఆవశ్యకతను వివరిస్తూ ర్యాలీలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమనగల్లు మున్సిపాలిటి కేంద్రంలో స్థానిక శ్రీశైలం- హైద్రాబాద్ జాతీయ రహదారిపై నిర్వహించిన మానవహారం అందరిని ఆకట్టుకుంది. అంతకుముందు సుమారు 600 మందితో కలిసి మండల కేంద్రంలో స్వచ్ఛ భారత్ నినాదానికి ఆదర్శమూర్తి అయిన మహాత్మాగాంధీ విగ్రహానికి ప్రత్యేక అధికారులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా వివిధ రకాల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ కుసుమమాధురి మాట్లాడుతూ పచ్చదనం పరిశుభ్రత పెంపులో ప్రజలంతా భాగస్వాములు కావాలని కోరారు. మిగతా 2లో

### మద్దుల శ్రీనివాస్ రెడ్డిపై

## చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలి

- గుండ్ల పోచంపల్లి శ్రీనివాసం లే అవుట్ బాధిత ప్లాట్ ఓనర్స్ డిమాండ్
- ప్రజావాణి లో కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పణ
- బాధితులకు కాంగ్రెస్ మద్దతు
- మల్లారెడ్డి నీకు రోజులు దగ్గర పడ్డాయి: తోటకూర వజ్రేష్ యాదవ్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 05)ః మేడ్చల్ జిల్లా గుండ్ల పోచంపల్లి మునిసిపల్ పరిధి లోని సర్వే నెంబరు: 650 లోని శ్రీనివాసం లే అవుట్ లోనున్న తమ ప్లాట్లను కబ్జా చేసి, తన పేరుపై డాక్యుమెంట్లు సృష్టించుకున్న మాజీ మంత్రి మల్లారెడ్డి బావమరిది మద్దుల శ్రీనివాస్ రెడ్డి పై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని, శ్రీనివాసం లే అవుట్ భాధిత ప్లాట్ ఓనర్స్ శివ గౌడ్, మనోహర్ రెడ్డి లు కోరారు. వారు ఈ మేరకు మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ.. మిగతా 3లో

## పల్లెలు పట్టణాల్లో పరిశుభ్రతకు స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమానికి ప్రాదాన్యం

### - ఇరిగేషన్ అండ్ క్యాడ్ స్పెషల్ సెక్రటరీ ప్రశాంత్ జీవన్ పాటిల్, అడి షనల్ కలెక్టర్ ప్రతిమసింగ్‌లు



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 05) : పల్లెలు, పట్టణాల్లో పరిశుభ్రతను పెంపొందించేందుకు స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఇరిగేషన్ అండ్ క్యాడ్ స్పెషల్ సెక్రటరీ ప్రశాంత్ జీవన్ పాటిల్, అడిషనల్ కలెక్టర్ ప్రతిమసింగ్‌లు అన్నారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం ప్రారంభోత్సవంలో భాగంగా బీజేఎంసీ కాళీమందిర్ నుంచి ర్యాలీని వారు జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీలో ఎస్ఎంపీ మోడల్ స్కూల్, రావుస్ స్కూల్, స్వయం సహాయ మహిళా సంఘాలతో కలిసి ఉడిపి హోటల్ అటు నుంచి కాళీమందిర్ వరకు నినాదాలు చేస్తూ అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచాలనే లక్ష్యంతో పల్లెలు పట్టణాల్లో పరిశుభ్రతను, పచ్చదనాన్ని పెంచేలా స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. రోజుల పాటు సాగేలా వివిధ ప్రణాళికలతో పాటు గ్రామాల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తారన్నారు. ప్రజలు ఈ కార్యక్రమంలో భాగస్వాములు అయ్యేలా చూడాలని వారు కోరారు. అదే విధంగా ఉడిపి హోటల్ ఎదురుగా ఉన్న మెయిన్ రోడ్డు పక్కన గల జీవీపీ బ్యూటీఫికేషన్, ప్రజలు చెత్త వేయకుండా ఆపేందుకు ఉండాలని మొక్కలు నాటారు. కాళీమందిర్ వద్ద స్వచ్ఛతపై ప్రతి ఒక్కరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్, డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి, కమిషనర్ బీ.శరత్‌చంద్ర, కార్పొరేటర్లు అస్లాం, శ్రీనాథ్‌రెడ్డి, రాము, అనిత, రవీందర్‌రెడ్డి, చంద్రశేఖర్, మేనేజర్ మంజులత, డీఈఈ యాదయ్య, సీనియర్ అసిస్టెంట్‌లు శానిటరీ ఇన్‌స్పెక్టర్, జూనియర్ అసిస్టెంట్‌లు, పీడీ మెప్మా, టీఎంసీ శ్రీలత, బిల్ కలెక్టర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, ఆర్పీలు, డ్వాక్రా మహిళలు, శానిటరీ జవాన్లు, అంగన్‌వాడీ టీచర్లు, స్వీపర్లు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో మహిళలకు అడుగడుగునా అవమానం

– దళిత మహిళపై థర్డ్ డిగ్రీ సిగ్గుచేటు – మాజీ హోంమంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి –దళిత మహిళపై దాడి అమానుషం – విశ్రాంత ఐపీఎస్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ – షాద్‌నగర్‌లో దళిత మహిళ సునీతకు పరామర్శ





షాద్‌నగర్, మేజర్ న్యూస్ (ఆగస్టు 05): కాంగ్రెస్ పాలనలో మహిళలకు అడుగడుగునా అవమానం జరుగుతుందని, దళిత మహిళ పట్ల పోలీసులు కర్కశంగా థర్డ్ డిగ్రీ ప్రయోగించడం సిగ్గుచేటని మాజీ హోంమంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో దళిత మహిళ సునీతపై జరిగిన థర్డ్ డిగ్రీ ప్రయోగించిన విషయాన్ని తెలుసుకొని షాద్‌నగర్‌కు వచ్చి పరామర్శించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఐపీఎస్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌తో కలిసి సునీతను పరామర్శించి మాట్లాడారు. సభ్య సమాజం తలదించుకునేలా మహిళ అని కూడా చూడకుండా పోలీస్‌స్టేషన్‌లో అవమానకర రీతిలో దాడి చేయడం ఏమిటని ప్రశ్నించారు. ప్రజా పాలన అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం దళిత మహిళపై జరిగిన దాష్టికానికి పూర్తి బాధ్యత వహించాలన్నారు.

**రేవంత్‌రెడ్డి అండతోనే రెచ్చిపోయారా : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్**

షాద్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో దళిత మహిళపై పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించడం దారుణమని ఆర్ఎస్ ప్రవీన్‌కుమార్ అన్నారు. రాష్ట్రంలో పోలీసులు రెచ్చిపోతున్నారంటే అందుకు సీఎం రేవంత్‌రెడ్డి అండదండలే కారణంగా భావించాల్సి వస్తుందని విశ్రాంత ఐపీఎస్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. కాంగ్రెస్ పాలనలో మహిళలకు గౌవరం లేకుండా పోయిందని అన్నారు. పోలీసులు ఇంతలా రెచ్చిపోయేలా ఎవరు వత్తాసు పలుకుతున్నారని ప్రశ్నించారు. రాష్ట్రంలో సీఎం, హోంమంత్రి ఒక్కరేనని, సీఎం అండతోనే పోలీసులు రెచ్చిపోయి ఉంటారన్నారు.

**రౌడీ షీటర్‌తో సెటిల్‌మెంట్లు: ఎమ్మెల్సీ**

నందిగామ పోలీస్ స్టేషన్‌లో ఓ రౌడీ షీటర్‌తో కాంగ్రెస్ ప్రభుత్వ అండతో నిత్యం సెటిల్‌మెంట్లు చేస్తున్నాడని ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్‌రెడ్డి అన్నారు. చదువుకున్న పోలీసులు రాజకీయ ఒత్తిళ్లు, ప్రలోభాలకు లొంగి పలుకుబడి కలిగిన వారిని పోలీస్ స్టేషన్లకు ఆహ్వానిస్తూ అమాయకులకు అన్యాయం చేస్తున్నారన్నారు. సునీతకు న్యాయం చేసే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్‌రెడ్డి సునీతకు రూ. 1లక్ష ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

**అక్రమ కేసుల్లో ఇరికిస్తున్నారు: మాజీ ఎమ్మెల్యే..**

షాద్‌నగర్ నియోజకవర్గంలోని అనేక పోలీస్ స్టేషన్లల్లో అక్రమ కేసుల్లో అమాయకులను, ఇతర పార్టీల వారిని ఇరికిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. అక్రమ కేసుల విషయమై సైబరాబాద్ కమీషనర్ దృష్టి సారించాలన్నారు. దళిత మహిళపై దాడి బాధాకరమని, ఇకపై ఇలాంటి సంఘనలు పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరేందర్, వైస్ చైర్మన్ నటరాజ్, జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్, తదితరులు పాల్గొన్నారు.

**సీఐతోపాటు ఐదుగురిపై వేటు..**

షాద్‌నగర్ డిటెక్టివ్ సీఐ రాంరెడ్డితోపాటు మరో ఐదుగురు కానిస్టేబుళ్లపై సస్పెన్షన్ వేటు వేసినట్లు సైబరాబాద్ కమీషనర్ అవినాష్ మహంతి మీడియాకు తెలిపారు. ఈ మేరకు సస్పెన్షన్‌కు సంబంధించిన వివరాలు మిడియాకు విడుదల చేశారు.

# ఎస్సీ వర్గీకరణతో మాదిగలు, ఉప కులాలకు సముచిత న్యాయం

★సుప్రీం కోర్టు తీర్పుతో ఎస్సీ వర్గీకరణకై అసువులు బాసిన 23మంది మాదిగ బిడ్డల ఆత్మలు శాంతిస్తాయి

★వర్గీకరణకై 30యేండ్లుగా ఉద్యమించిన ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మంద కృష్ణకు, తీర్పు వెలువరించిన ధర్మాసనానికి, తెలంగాణలో మొట్టమొదటగా వర్గీకరణ అమలుచేస్తామన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు : కాంగ్రెస్ ఎస్సీసెల్ మండల అధ్యక్షులు పులికంటి లక్ష్మయ్య



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 05): షెడ్యూల్డ్ కులాల్లో ఏబిసిడి వర్గీకరణ లేకపోవడంతో విద్య, ఉద్యోగ, ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో మాదిగలు, ఉపకులాలు తీవ్రంగా నష్టపోయాయని, సుప్రీంకోర్టు తీర్పుతో వర్గీకరణ అమలైతే ప్రధానంగా మాదిగలు, ఉప కులాలకు సముచిత న్యాయం దక్కుతుందని మాడ్గుల మండల కాంగ్రెస్ ఎస్సీసెల్ అధ్యక్షులు, బ్రాహ్మణపల్లి తాజా మాజీ సర్పంచ్ పులికంటి లక్ష్మయ్య అన్నారు. ఎస్సీల్లో వర్గీకరణకై మాదిగ రిజర్వేషన్ పోరాటసమితి ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొదలు తెలంగాణ రాష్ట్రం వరకు గత 30 యేండ్ల కాలంగా అనేక అందోళనలు, ఉద్యమాలు చేపట్టిన పాలక ప్రభుత్వాలు స్పందించకపోవడంతో 23 మంది మాదిగ బిడ్డలు అసువులుబాసినట్లు ఆయన విచారం వ్యక్తం చేశారు. ఈమేరకు ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై ఇటీవల సుప్రీంకోర్టు ధర్మాసనం వెలువరించిన తీర్పుపై సోమవారం పులికంటి లక్ష్మయ్య మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పుతో వర్గీకరణకై అసువులు బాసిన అమరుల ఆత్మలు శాంతస్తాయన్నారు. ఎస్సీ వర్గీకరణపై చారిత్రాత్మక తీర్పును వెలువరించిన సుప్రీంకోర్టు ధర్మాసనానికి , ఏబిసిడి వర్గీకరణకు అలుపెరుగని పోరాటాలు సాగించిన ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగకు, దేశంలోని ఇతర రాష్ట్రాల కంటే ముందుగా తెలంగాణలో అమలుచేస్తానన్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి ఈ సందర్భంగా పులికంటి లక్ష్మయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు.

## స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమంలో ప్రజలు భాగస్వామ్యం కావాలి : రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాం రెడ్డి



తుర్కయంజాలు, మేజర్ న్యూస్, (ఆగస్టు 05) : స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములై తుర్కయంజల్ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలని రాష్ట్ర రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాం రెడ్డి, స్థానిక కౌన్సిలర్స్, విద్యార్థులతో కలిసి స్వచ్ఛదనం– పచ్చదనం కార్యక్రమాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ర్యాలిని ప్రారంభించారు. తుర్కయంజాల్ చౌరస్తా నుండి మాసాబ్ చెరువు వరకు ర్యాలీ నిర్వహించారు. 5 రోజులు నిర్వహించే స్వచ్ఛదనం– పచ్చదనం కార్యక్రమంలో ప్రజలందరు భాగస్వాములై అన్నీ కాలనీలలో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీగా తీర్చిది ద్దేందుకు ప్రతి ఒక్కరూ కలిసి రావలన్నారు. అనంతరం వనమహొత్సవం కార్య క్రమంలో మొక్కలను నాటారు.



వచ్చే 3 నెలలో మున్సిపాలిటీ రూపు రేఖలు మారునున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం చైర్ పర్సన్ అనురాధ రాంరెడ్డి మాట్లాడుతూ 5 రోజుల షెడ్యూలలో జరగవలసిన కార్య క్రమాలు, అన్ని వార్డులలో విజయవంతం చేయాలని కోరారు. వీధి కుక్కల సమస్యకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. మాసాబ్ చెరువు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెరువు సుందరీకరణ కోసం ప్రత్యేక పద్ధతులను అనుసరిస్తున్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమలలో వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్ గౌడ్, కౌన్సిలర్లు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్, కొశికె ఐలయ్య, కుంట ఉదయ శ్రీ గోపాల్ రెడ్డి, మర్రి మాధవి మహేందర్ రెడ్డి, మేతరి అనురాధ దర్శన్, నక్క శివ లింగం గౌడ్, ధనరాజ్, పుల్లగుర్రం కీర్తన విజయానంద్ రెడ్డి, నారని కవిత శేఖర్ గౌడ్, కమీషనర్ అమరేందర్ రెడ్డి, మేనేజర్ శ్రీధర్ రెడ్డి, ఆర్ ఓ శ్రీనివాసులు, డి.ఈ సత్యనారాయణ,ఏ.ఇ బిక్షపతి, సానిటేషన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ , ఇ.ఇ హరీష్, జవాన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# మండలంలో అట్టహాసంగా ఆరంభమైన స్వచ్ఛదనం- పచ్చదనం



**మొదటిపేజీ తరువాయి...** ప్లాస్టిక్ నిషేధం, వ్యక్తిగత పరిశుభ్రతను పాటించి అంటువ్యాధులు ప్రభలకుండ జాగ్రత్తలు వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వసంత, కౌన్సిలర్లు కృష్ణనాయక్, దుడ్డు కృష్ణ యాదవ్, విజయ్‌కృష్ణ, సుజాతరాములు, బైకని యాదమ్మశ్రీశైలం, చెన్న కేశవులు, మండల ప్రత్యేక అధికారి, మండల పరిషత్ , ఐకేపీ, మెడికల్ ఆఫీసర్స్, అంగన్వాడీలు ఆశా కార్యకర్తలు, స్థానిక పాఠశాలలు, కళాశాల విద్యా ర్థినీ, విద్యార్థులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# తడి చెత్తను... పొడి చెత్తను వేరు చేయాలి

- ప్లాస్టిక్ కవర్లను వాడుకోవద్దు - ప్రతి పల్లెలో స్వచ్ఛ ధనం, పచ్చదనం కార్యక్రమం ప్రారంభం ... భారీ ర్యాలీ - మండల స్పెషల్ ఆఫీసర్ పద్మజ రమణి, ఎంపీడీవో నరేందర్ రెడ్డి



యాచారం మేజర్ న్యూస్ (ఆగస్టు 05): మండల పరిధిలోని ప్రతి పల్లెలో స్వచ్ఛ ధనం పచ్చదనం కార్యక్రమాన్ని మండల ఆఫీసర్ పద్మజ రమణి, ఎంపీడీవో నరేందర్ రెడ్డి ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ప్రత్యేక అధికారి గారు పద్మజ రాని అదేవిధంగా ఉపాధి హామీ ఏపీఓ గారు గ్రామస్థాయి అధికారులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొదటగా ప్రత్యేకంగా స్వచ్ఛత గురించి మరియు తడి పొడి చెత్త వేరు చేయటం వలన కలిగే లాభాలు మరియు నష్టాల గురించి వివరించారు. ప్లాస్టిక్ వాడటం వలన వచ్చే అనర్ధాలను గురించి వివరించారు. గ్రామ పురవీధులలో స్వచ్ఛత గురించి ర్యాలీ నిర్వహించడం జరిగింది. తర్వాత పచ్చదనం కార్యక్రమంలో భాగంగా కొండాపురం యాదయ్య గారి పొలంలో హార్టికల్చర్ నుండి మండల ప్రత్యేక అధికారి గారు జామ మొక్కలను నాటడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో, అంగన్వాడీ కేంద్రాలలో ప్రతి గ్రామంలో మొక్కలు నాటారు. స్కూల్ పిల్లలకి వ్యాసరచన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి గ్రామం పరిశుభ్రంగా ఉంచుకోవాలి. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తిరుపతయ్య, రవికుమార్ రెడ్డి, మాల్ సెక్రెటరీ రాజు, గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అంకిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగుల పంపిణీ



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 5) ః అంకిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సోమవారం చేవెళ్ల మండల పరిధిలోని కేసారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు బ్యాగులు, మ్యాట్‌లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా సంస్థ జిల్లా కోఆర్డినేటర్ ప్రకాష్‌కుమార్ మాట్లాడుతూ.... విద్యార్థులు బాగా చదువుకోవాలని, ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. సంస్థ ఆధ్వర్యంలో విద్యాభివృద్ధికి కృషి చేయడానికి తమవంతుగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకుని పాఠశాలకు, గ్రామానికి తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శశికళ, అంగన్‌వాడీ టీచర్ అరుణ్, జర్నలిస్టు కుమ్మరి రాఘవేందర్, న్యాయవాధి రామకృష్ణ, దవల్గారి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# తాండూరు మార్కెట్ కమిటి అభివృద్ధి కోసం అన్నీ రకాలుగా అండగా ఉంటాం

**మొదటిపేజీ తరువాయి...** రైతుల కోసం ఎన్నన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుంది అని అన్నారు రుణ మాఫీ, రైతు భీమా, తదితర పథకాల కోసం కోట్లాది రూపాయల నిధులు ఖర్చు పెడుతుంది అని పేర్కొన్నారు. మున్ముందు కూడా మరిన్నీ పథకాలను అమలు చేయనున్నట్లు చెప్పారు తాండూరు మార్కెట్ కమిటి అభివృద్ధి కోసం అన్నీ రకాలుగా అండగా ఉంటాం అని అన్నారు పాలక వర్గం ప్రతినిధులు రైతుల మంచి కోసం కృషి చేయాలి అని చెప్పారు. అంతకు ముందు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి జన్మ దినం సందర్భంగా పెద్ద ఎత్తున రక్త దానశిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్త దానం శిబిరాన్ని స్పీకర్ ప్రసాద్ కుమార్, మంత్రులు శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి లు ప్రారంభించారు. అభిమానులు ఏర్పాటు చేసిన కేక్ ను కట్ చేసి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కి జన్మ దిన శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తాండూరు ప్రాంతం అభివృద్ధి కోసం ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి నిరంతరం కృషి చేయడం అభినందనీయం అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో అర్య వైస్య కార్పొరేషన్ ఛైర్మన్ కాల్వ సుజాత, మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య, కలెక్టర్ ప్రతీక్ జైన్, తో పాటు మున్సిపల్ ఛైర్మన్ స్వప్న, మార్కెట్ కమిటి ఛైర్మన్ బాల్ రెడ్డి, నేతలు మురలీ కృష్ణ గౌడ్, దారసింగ్, రవి గౌడ్, సురేందర్ రెడ్డి, కౌన్సిలర్స్ విజయ దేవి, నీరజ బాల్ రెడ్డి, రాము, పలువురు ప్రజాప్రతినిధులు నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మద్దుల శ్రీనివాస్ రెడ్డిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలి

**మొదటిపేజీ తరువాయి...** గుండ్ల పోచంపల్లి లోని సర్వే నెంబరు: 650 లో హెచ్.ఎం.డి.ఏ అప్రూవల్ పొందిన 15.38 ఎకరాలలో ఏర్పాటు చేసిన శ్రీనివాసం లే అవుట్ లో ప్లాట్స్ 117 నుంచి 147 వరకు గల భూమి విస్తీర్ణం 7,382.98 గజాలను హెచ్.ఎం.డి.ఏ అనుమతులకు లోబడి మార్ట్ గేజ్ చేయటం జరిగిందన్నారు. రోహిణి ఇనుఫ్రా డెవలపర్స్ ద్వారా ఎన్.సంజీవ రావు, పి.నరోత్తం ల నుంచి కొన్న మేము మా ప్లాట్లను గురించి ఆరా తీయగా మేము కొన్న తర్వాత లే అవుట్ ను అభివృద్ధి చేయకుండా ఆపివేసి, అడిగితే అందుబాటులో లేకుండా తప్పించుకుంటున్నారని వారు వాపోయారు. అంతేకాకుండా మీము మా ప్లాట్ల వద్దకు వెళ్లి విచారించగా ఎం.శ్రీనివాస్ రెడ్డి మా ప్లాట్లను ఆక్రమించుకున్నారని, అలాగే అధికారులను ప్రలోభ పెట్టీ ధరణిలో తన పేరున నమోదు చేసుకున్న ఎం.శ్రీనివాస్ రెడ్డి పై విచారణ జరిపించి చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని, మాకు న్యాయం చేయాలని వారు కలెక్టర్ ను కోరారు.

**బాధిత ప్లాట్ ఓనర్స్ కు కాంగ్రెస్ మద్దతు:**

కాగా, శ్రీనివాసం లే అవుట్ బాధిత ప్లాట్ ఓనర్స్ కు కాంగ్రెస్ మద్దతు ప్రకటించింది. బాధితుల తరపున కాంగ్రెస్ మేడ్చల్ నియోజక వర్గం ఇంచార్జీ తోటకూర వజ్రేశ్ యాదవ్, మేడ్చల్ మాజీ జెడ్పీటీసీ సాయిపేట శ్రీనివాస్, తుంకుంట మునిసిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు బీమిడి జైపాల్ రెడ్డి లు కలెక్టరేట్ కు చేరుకుని బాధితులకు అండగా నిలిచారు. ఈ సందర్భంగా మేడ్చల్ నియోజక వర్గం కాంగ్రెస్ ఇంచార్జి జంగయ్య యాదవ్ మాట్లాడుతూ... ఎమ్మెల్యే మల్లారెడ్డి కి రోజులు దగ్గర పడ్డాయని హెచ్చరించారు. వేల ఎకరాల ఆస్తులున్న మల్లారెడ్డి నీకు ఎంత ఉన్నా సరిపోదా..! కష్టపడి పనిచేసి ప్లాట్లు కొనుకున్న వారి స్థలం కూడా కావాల్సి వచ్చిందా..! అని నిలదీశారు. వారం రోజుల్లో శ్రీనివాసం కాలనీ వాసులకు చెందిన ప్లాట్స్ ను తిరిగి వాళ్ళవి వాళ్ళ కు అప్పగించకుంటే నీ భరతం పడతామని హెచ్చరించారు. నీవు నీ బావమర్ది కు జైలు శిక్ష తప్పదని వజ్రేష్ యాదవ్ హెచ్చరించారు.

# నిరూపేదలకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలి

● తహసీల్దార్ జయరంకు వినతిపత్రం ఇచ్చిన ఎల్లకొండ గ్రామస్తులు



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎల్లకొండ గ్రామస్థులు.

నవాబ్‌పేట్, మేజర్‌న్యూస్ (ఆగస్ట్ 05):నవాబ్‌పేట్ మండలం ఎల్లకొండ గ్రామానికి చెందిన సుమారు 100 మంది నిరుపేద కుటుంబీకులు తమకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సోమవారం నవాబ్ పేట్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో జయరాంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... హక్కు పత్రాలు ఇచ్చిన పేద కుటుంబాలకు చెందిన ప్రజలకు ఇళ్ల స్థలాలు తక్షణమే కేటాయించాలని చెప్పారు. 2008వ సంవత్సరం ఎల్లకొండ రెవిన్యూ మైతాభ్ ఖాన్ గూడ గ్రామశివారులోని సర్వే నెంబర్ 402లో అప్పటి ప్రభుత్వం ఇళ్ల స్థలాలను కేటాయించడం జరిగింది కానీ అప్పటి తహసీల్దార్ మాకు స్థలాన్ని కేటాయించలేదని చెప్పుకొచ్చారు. అప్పటి నుండి పలుమార్లు వచ్చిన తహసీల్దార్లకు నిరుపేదలమైన మాకు ఇళ్ల స్థలాల కోసం భూమిని లేఅవుట్ గా మార్చి కేటాయించాలని విన్నవించుకున్నా కూడా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి విషయం పై జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ వారి దృష్టికి కూడా తీసుకెళ్లామని చెప్పారు. 2008 నుంచి ఇప్పటివరకు ఇంటి స్థలం కోసం పోరాడుతున్న కూడా తమకు పట్టాలు ఇచ్చి పొజిషన్ ఇవ్వకుండా ఎదురుచూపులే మిగిలిస్తున్నారని తెలిపారు. ఇకనైనా అధికారుల స్పందించి గూడులేని నిరుపేదలమైన మాకు భూమిని లే అవుట్ గా మార్చి స్థలాన్ని కేటాయించాలని కోరుతున్నట్లు చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో బేగారి గాలయ్య, ఈర్లపల్లి నర్సిములు, అర్జున్, ప్రకాష్, నర్సిములు, జయమ్మ, జంగయ్య, సత్యయ్య గౌడ్, పరమేష్, రూతమ్మ, ఇబ్రహీం, కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమ లక్ష్యాన్ని సాధించాలి

● బండవెల్కిచర్ల గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాల, కళాశాలలో వ్యాసరచన పోటీలు ● స్వచ్ఛదనం పచ్చదనంపై విద్యార్థులకు,ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ ● కుల్కచర్ల మండల ప్రత్యేక అధికారి వెంకయ్య,ఎంపిడిఓ రామకృష్ణ నాయక్



విద్యార్థులతో కలిసి మొక్కలు నాటుతున్న అధికారులు.



స్వచ్ఛదనం పచ్చదనంపై విద్యార్థులతో ర్యాలీ.

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 05)ఃకాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన వన మహోత్సవంలో కుల్కచర్ల మండల పరిధిలోని బండవెల్కిచర్ల గ్రామంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని కుల్కచర్ల మండల ప్రత్యేక అధికారి వెంకయ్య,ఎంపిడిఓ రామకృష్ణ నాయక్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు,విద్యార్థులతో గ్రామంలో పలు వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాలలో పరిసరాలు శుభ్రం చేసి,పాఠశాల విద్యార్థినులకు వ్యక్తి పరిశుభ్రత, స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంపై వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. అనంతరం విద్యార్థునులతో కలిసి మొక్కలు నాటారు. ఆదే విధంగానే పరిసరాల పరిశుభ్రత, పిచ్చి మొక్కల తొలగింపు, తడి, పొడి చెత్తపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ వరలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి జహంగీర్,ఫీల్డ్ అసిస్టెంట్,ఆశా వర్కర్లు,గ్రామస్థులు విద్యార్థునులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు



రక్తదానం చేస్తున్న దృశ్యం.

యాలాల మేజర్ న్యూస్ (ఆగస్టు 05)ః రక్తదాతలే ప్రాణదాతలు అని ఎమ్మెల్యే అన్నారు. తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా ఆసుపత్రి సిబ్బంది ల్యాబ్ టెక్నీషియన్ శ్రీకాంత్ గౌడ్ జుంటుపల్లి గ్రామనికి చెందిన కాంగ్రెస్ నాయకులు రమేష్ గౌడ్,గొల్ల రామచందర్ రక్తదానం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తం కొరతతో అనేకమంది గర్భిణులు, రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రక్త నిల్వలు పెంచేందుకు రక్తదాన శిబిరం నిర్వహించి రక్తదానం చేయడం అభినందనీ యమన్నారు.

## స్వచ్ఛదనం పచ్చదనంపై అవగాహన

●పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి



అవగాహన కల్పిస్తున్న పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి.

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 05)ఃపారిశుద్ధ్య నిర్వహణ పచ్చదనం పెంపు లక్ష్యంగా ప్రభుత్వం ఆగస్టు 5 నుంచి 9 వరకు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని అమలు చేస్తుందని కుల్కచర్ల పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కుల్కచర్ల మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధుల నియంత్రణకు వారంలో రెండు రోజులు డ్రై డే గా పాటించాలని,ఇంట్లోని పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, ప్లాస్టిక్ వస్తువుల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించాలని, ఇల్లు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం ద్వారా మన ఇంటిని ఎలా శుభ్రంగా ఉంచుతామో అదే విధంగా మన గ్రామాన్ని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ప్రజలు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో సిసి వెంకటయ్య, హెల్త్ అసిస్టెంట్ వెంకటయ్య,ఫీల్డ్ అసిస్టెంట్ రాంజీ,స్థానిక నాయకులు తమ్మలి రాంచంద్రయ్య,జె.వెంకటయ్య, అంగన్వాడీ టీచర్లు,ఆశా వర్కర్లు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బషీరాబాద్ రెవెన్యూ ఇన్స్‌పెక్టర్(ఆర్ఐ)గా నాగార్జున రెడ్డి బాధ్యతల స్వీకరణ



ఆర్ఐ నాగర్జున రెడ్డి(ఫైల్ పోటో).

బషీరాబాద్,మేజర్ న్యూస్(ఆగస్టు 05):బషీరాబాద్ రెవెన్యూ ఇన్స్‌పెక్టర్(ఆర్ఐ)గా నాగర్జున రెడ్డి సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. గతంలో బషీరాబాద్ ఆర్ఐగా విధులు నిర్వహించిన రాకేష్ బదిలీపై వెళ్లడంతో, ఆయన స్థానంలో హైదరాబాద్ కలెక్టర్ కార్యాలయంలో లో విధుల నిర్వహించిన నాగర్జున రెడ్డిని బషీరాబాద్ ఆర్ఐగా నియమించారు..

**PUBLIC NOTICE**

The General Public is hereby informing that Sri. Shetty Mallikarjun S/o Shetty Chinna swamy R/o Hno:13-46, Pargi, Vikarabad Dist. My Client M/s AU SMALL FINANCE BANK Vikarabad Branch. Vikarabad Dist. With a Requesting to advance of Loan by mortgaging his property.DESCRIPTION AND LOCATION OF THE PROPERTY Regd Gift deed No: 137/2017Date: 23-01-2017.All that the H No.9-219 In Sy No: 284/A Admeasuring 77. sq. yds Situated at Pargi Municipality, Vikarabad Dist. And Bounded; North: 100 Wide PWD Road. South: Place of Azeem. East: House of Nandappa. West: House of Ramesh & common wall My client if any person./ Institution if having objections, claims interest disputed for the above, intended transaction he/she/they may contact the undersign with document proof substantiating his/her/their objections claims details if disputes etc., within (7) days from the date will proceed with transaction as if there no party claims objections

*SD/-* **K SRINIVAS RAO, C. KAPIL DEV**
Advocates,
Off: 4-7-226/109, Sakethnagar, Vikarabad, Vikarabad, Dist-501101, PH: 9246362213; 9603019574.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి : చేవెళ్ల ఆర్డీవో సాయిరాం





చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 5) : స్వచ్ఛదనం, పచ్చదనం పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని చేవెళ్ల ఆర్డీవో సాయిరాం, గ్రామ ప్రత్యేకాధికారి కృష్ణయ్య అన్నారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సోమవారం చేవెళ్ల శ్రీలక్ష్మివెంకటేశ్వరస్వామి పుష్కరిణి(గుండం) ఆవరణలో మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాలన్నారు. మొక్కలు నాటడం వల్లే వర్షాలు సంవృద్ధిగా కురిసి చెరువులు, కుంటలు నిండి భూగర్భ జలాలు పెరుగుతున్నాయన్నారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకం ఎంతో అవసరమన్నారు. మొక్కలతోనే మానవ మనుగడ ఉందన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటడంలో భాగస్వాములు కావాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో హిమబిందు, చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారి శైలజాఆగిరెడ్డి, మాజీ ఎంపీటీసీ గుండాల రాములు, మాజీ ఉపసర్పంచులు టేకులపల్లి శ్రీనివాస్, గంగి యాదయ్య, పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్, ఎంపీవో విఠల్ జి, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, విద్యార్థులు, పంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

★మండల ప్రత్యేక అధికారి డి.వెంకట్ ★ కందుకూరులో స్వచ్ఛదనం పచ్చదనం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఆగస్టు 05): మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుని ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని మండల ప్రత్యేక అధికారి డిప్యూటి డైరెక్టర్ ఆడిట్ డిపార్ట్ డి.వెంకట్ సూచించారు. ఆగస్టు 5 నుండి 9 వరకు స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని 35 గ్రామ పంచాయతీలలో గ్రామ ప్రత్యేక అధికారి అధ్యక్షతన మహిళా సంఘాలు, యువజన సంఘాలతో పరిసరాల పరిశుభ్రత-పచ్చదనంపై సమావేశం ఏర్పాటు చేసి ర్యాలీ నిర్వహించారు. కారక్రమంలో భాగంగా కందుకూరు గ్రామ పంచాయతీలో ప్రతేక్య అధికారి వెంకట్ మాట్లాడుతూ... ఇంటి లోపల ఇంటి పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెట్లు నాటి పర్యావరణాన్ని రక్షించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో సరిత, డిఎల్‌పివో లక్ష్మినారాయణ, ఏపీయం కవిత, పంచాయతీ కార్యదర్శి సురేందర్, ఏఎన్ఎం, అంగన్‌వాడి టీచర్లు, ఆశావర్కర్లు, వీవో లీడర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ దేవాలయ అతిధిగృహ నిర్మాణానికి రూ. లక్షా 50వేల విరాళం

★దేవాలయ అతిథి గృహ నిర్మాణానికి రూ. లక్షా50వేల విరాళమందించిన కాంగ్రెస్ నేత తుమ్మల నర్సింహులుయాదవ్ ★ఆలయ నిర్వాహకులు, స్థానికులతో కలిసి అతిధిగృహ నిర్మాణానికి భూమిపూజ



నందిగామ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 05): నందిగామ మండలం అంతిరెడ్డిగూడ గ్రామపంచాయతీ పరిధిలోని పృథ్వి ఎస్టేట్లో నూతనంగా చేపట్టిన హనుమాన్ దేవాలయ అతిథి గృహ నిర్మాణానికి కాంగ్రెస్ సీనియర్ నేత తుమ్మల నర్సింహులు యాదవ్ లక్షా 50వేల రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా స్వామివారి ఆలయ అభివృద్ధికి తనవంతు సంపూర్ణ సహకారం అందిస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అంతకుముందు ఆలయ నిర్వాహకులు, నాయకులతో కలిసి అతిధిగృహ నిర్మాణానికి చేపట్టిన భూమిపూజలో నర్సింహులుయాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అతిధిగృహ నిర్మాణానికి విరాళమందించిన ఆయనను ఆలయ నిర్వాహకులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ఆలయ నిర్వాహకులు బి. ఆంజనేయులు, టి. శ్రీను, జంగా బాలరాజ్, నరేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# బస్సు సమయ వేళలు మార్చాలని డిపో మేనేజర్‌కి వినతి

★ మాజీ సర్పంచ్ పోచమోని కృష్ణ



మంచాల, మేజర్ న్యూస్ (ఆగస్టు 05) : ఇబ్రహీంపట్నం నుండి బండలేమూర్, అజ్జినా తండా వరకు వచ్చే ఆర్‌టీసీ బస్సు సమయ వేళలను మార్చాలని కోరుతూ బండలేమూర్ గ్రామ మాజీ సర్పంచ్ పోచమోని కృష్ణ సోమవారం ఇబ్రహీంపట్నం డిపో మేనేజర్ నర్సప్పను కలిసి వినతిపత్రం అందించాడు. ఈ సందర్భంగా పోచమోని కృష్ణ మాట్లాడుతూ అధికారులు తమకు ఇష్టం వచ్చిన సమయంలో బస్సును నడపడంతో విద్యార్థులు, గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పాత సమయం ప్రకారం బస్సును నడపాలని చెప్పారు. బండలేమూర్ గ్రామానికి ఉదయం వేళల్లో అదనపు బస్సులు నడపాలని కోరారు. చౌటుప్పల్ వెళ్లే బస్సును రాత్రి సమయంలోబండలేమూర్‌లోనే నైట్ అవుట్ పెట్టాలని అన్నారు. ఇబ్రహీంపట్నం నుండి చెన్నారెడ్డి గూడ మీదుగా శివన్నగూడ వెళ్లె బస్సును బండలేమూర్ గ్రామం వరకు వచ్చిపోయేలా చేయాలని కోరారు.

# కేరళ వయనాడ్ వరద బాధితులకు విరాళాల అందజేత



అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (ఆగస్టు-05) : కేరళ వయనాడ్ వరద బాధితుల సహాయార్థం అబ్దుల్లాపూర్‌మెట్ సీపీఐ ఆధ్వర్యంలో సేకరించిన విరాళాలను (రూ.17,559) రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ముత్యాల యాదిరెడ్డి నేతృత్వంలో సోమవారం ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందోజు రవీంద్ర చారికి అందజేశారు. ఈ సందర్భంగా రవీంద్ర చారి, యాదిరెడ్డి మాట్లాడుతూ కేరళ వయనాడ్‌లో సంభవించిన జల ప్రళయానికి వందలాది మంది మృత్యువాత పడగా ఇంకా వందల మంది ఆచూకీ దొరకడం లేదన్నారు. బురుద, మట్టి పెళ్లల కింద సజీవ సమాది అయిన అభాగ్యుల కోసం ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. వయనాడ్ ప్రళయం ఊహాకందని విపత్తు అన్నారు. గాఢ నిద్రలో ఉన్న వారు ఏం జరుగుతుందో తెలుసుకునే లోపే అనంతలోకాలకు వెళ్లారన్నారు. కేంద్ర ప్రభుత్వం కేరళ వయనాడ్ జల ప్రళయాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించి బాధితుల పునరావాసానికి, మృతుల కుటుంబాలకు గాయపడి వారికి ఆర్థిక సహాయం చేసేందుకు నిధులు కెటాయించాలని వారు డిమాండ్ చేశారు. తమ పార్టీ ఆదేశాల మేరకు బాధితులకు ఆపన్న హస్తం అందించేందుకు తమ వంతుగా ప్రజల నుంచి విరాళాలు సేకరించి పార్టీ నాయకత్వానికి అందజేస్తే వారు నేరుగా ఆ రాష్ట్ర ప్రభుత్వానికి చేరవేస్తారాన్నరు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు పబ్బతి లక్ష్మణ్, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు అజ్మీర హరిసింగ్ నాయక్, మండల కార్యవర్గ సభ్యులు వేపాల నరసింహ, మధు, సైదులు బిక్షం, నర్సింహా శంకర్ భాను నరేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

★మీర్పేట్ లో స్వచ్ఛ దనం... పచ్చదనం కార్యక్రమం



బాలాపూర్ మేజర్ న్యూస్( ఆగస్టు 05): మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం నిర్వహించి తలపెట్టిన ఐదు రోజుల కార్యాచరణలో భాగంగా స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో మీర్పేట్ చౌరస్తా నుండి జిల్లెలగూడ కూడా అంబేద్కర్ చౌరస్తా వరకు పర్యావరణ పరిరక్షణ చెట్ల పెంపకం యొక్క ఆవశ్యకత వాటి ప్రయోజనాలు కాలుష్యం నియంత్రణ చేపట్టవలసిన చర్యలు రూపంలో ప్రదర్శిస్తూ నినదీస్తూ భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహాన్, కార్పొరేటర్లు గజ్జల రామచందర్, కొంద్ర గౌరీ శంకర్, సిద్దాల పద్మ అంజయ్య, ఇంద్రావతి రవి నాయక్, నీలా రవి నాయక్, అక్కి మాధవి, జిల్లెల్ల అరుణ ప్రభాకర్ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు పల్లె జంగయ్య గౌడ్, నగరపాలక సంస్థ అధికారులు కమిషనర్ చంద్రశేఖర్, డి ఈ వెంకన్న పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# సిఎమ్ రిలిఫండ్ పేదలకు కొండంత అండ

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



కొందుర్గు, మేజర్ న్యూస్( ఆగష్టు 05) : గ్రామీణ ప్రాంత ప్రజలకు సిఎమ్ రిలిఫండ్ పేదలకు కొండంత అండగా ఉంటుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కొందుర్గు మండల పరిధిలోని ముట్పూర్ గ్రామానికి చెందిన జిగోపాల్‌రెడ్డి రూ. 15000 బి నర్సింహులు రూ. 60000, ఎమ్ కిష్టయ్య రూ.36500, ఎమ్ నర్సింహారెడ్డి రూ.24000, జె బుచ్చమ్మ రూ.28000లు చెక్కులను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదగా సిఎమ్ రిలిఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి అందేవిదంగా కృషి చేయాలని అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు కొండంత అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి, పురుషోత్తమ్‌రెడ్డి, కనకమామిడి అంజయ్య, రవి, నర్సింహులు, పహీల్వాన్, అంజిరెడ్డి, జ్విజేందర్, తదితరులు పాల్గోన్నారు.

# బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు త్రాగించాలి : డాక్టర్ అమృతజోసేఫ్




కొందుర్గు, మేజర్ న్యూస్ ( ఆగష్టు 05 ) : తల్లిపాలతో రోగనిరోదక శక్తి పెంపోందిండంతో పాటు ఆరోగ్యవంతమైన బిడ్డలుగా ఎదుగుతారని డాక్టర్ అమృత జోసేఫ్ అన్నారు. సోమవారం కొందుర్గు మండల కేంద్రం మండల అభివృద్ది అధికారి ప్రాంగణంలో తల్లి పాల వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అధికారలు మాట్లాడుతూ... గర్బిణీలు ప్రసవం అనంతరం తల్లిపాలు త్రాగించడం ద్వారా ఇమ్యూనిటి పవర్ పెరుగడంతో పాటు శిశు మరణాలు కూడా నివారించవచ్చు అని అన్నారు. బాలింతలు ఆకుకూరలు, పౌష్టికాహారాన్ని తీసుకోవడం ద్వారా బిడ్డకు కావాల్సిన పాలు లభిస్తాయని అన్నారు. మహిళలు పప్పుదినుసులు, చిరుదాన్యాలు, కూరగాయలు, గ్రుడ్లు, పాలు తీసుకోవాలని, వాటి ద్వారా విటమిన్స్, ప్రోటీన్స్ మినరల్స్ లబిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమేష్‌కుమార్, ఎంపిడిఓ అనురాద, ఎంపిఓ లాలయ్య, అంగన్‌వాడి టీచర్లు తదితరులు పాల్గోన్నారు.

# కీసరను అయితే మున్సిపల్ లేదంటే గ్రేటర్

- పక్క జిల్లాలో కలుపడంతో తమగ్రామాల ఉనికే పోతుంది.
- కీసరగుట్టలో సమావేశమైన కీసర,అ ంకిరెడ్డిపల్లి, భోగారం గ్రామాల అల్ పార్టీస్ నేతలు



కీసరగుట్ట జెడ్పీ గెస్ట్ హౌజ్‌లో సమావేశమైన వివిధ పార్టీల నేతలు.

కీసర,మేజర్‌న్యూస్ఃకీసర ఔటర్ రింగురోడ్డు వెలుపల ఉన్న గ్రామాలను కలిపి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కీసర కేంద్రంగా మున్సిపల్ చేయాలని లేదంటే అన్నింటిని గ్రేటర్ పరిధిలోకి తీసుకోవాలని కీసర మండల అల్ పార్టీస్ నేతలు రాష్ట్ర ప్రభుత్వంకు డిమాండ్ చేస్తున్నారు. ఉమ్మడి కీసర మండలంలో నాగారం, దమ్మాయిగూడ మున్సిపల్‌గా ఉండగా రింగురోడ్డు లోపలున్న చీర్యాల్, గోధుమకుంట, కరీంగూడ, నర్సంపల్లి, తిమ్మాయిపల్లి గ్రామాలను గ్రేటర్‌లోకి తీసుకుంటున్నట్లు వాటిలో కీసర, రాంపల్లి దాయర, యాద్గార్‌పల్లి గ్రామాలను సైతం గ్రేటర్‌లోకే అన్నట్లు వస్తున్న ప్రచారం నేపథ్యంలో వివిధ పార్టీల నేతల్లో భవిషత్ రాజకీయాలపై ఓ అయోమయం నెలకొంది. ఓ ఆర్‌ఆర్‌కు 3కిలో మీటర్ల దూరంలో ఉన్న గ్రామాలైన భోగారం, అంకిరెడ్డిపల్లి గ్రామాలు మేడ్చల్ జిల్లా సరిహద్దు ప్రాంతంలో ఉండటంతో తమ గ్రామాలను రాష్ట్ర ప్రభుత్వం మేడ్చల్ జిల్లాలోనే ఉంచుతుందా లేక పక్క జిల్లా అయిన యాదాద్రి-భువనగిరిలో కలుపుతుందా అనే సందిద్గంలో ఆయా గ్రామాల ప్రజలు ఉన్నారు. ఈ నేపథ్యంలో సోమవారం కీసర, భోగారం, అంకిరెడ్డిపల్లి గ్రామాల వివిధ పార్టీల నేతలు, యువత పెద్ద ఎత్తున్న కీసరగుట్ట జిల్లా పరిషత్ గెస్ట్‌హౌజ్‌లో సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన కీసరగుట్ట దేవస్థానంకు ఈ గ్రేటర్, మున్సిపల్, పక్కల జిల్లాలో గ్రామాల వీలీనం అనే ప్రతిపాదనలతో గుర్తింపునకు ప్రమాదం వాటిలే అవకాశం ఉందని వారు అభిప్రాయపడ్డారు. ఓఆర్‌ఆర్ వెలుపల ఉన్న ఐదు గ్రామాలైన కీసర, అంకిరెడ్డిపల్లి, భోగారం, యాద్గార్‌పల్లి, రాంపల్లి దాయర లను కలిపి ప్రత్యేక మున్సిపల్ చేయాలని లేదంటే అన్నింటిని గ్రేటర్‌లో వీలీనం చేయాలని నేతలందరూ ఏకగ్రీవ తీర్మానం చేసుకున్నారు. భోగారం, అంకిరెడ్డిపల్లి గ్రామాలు పూర్తిగా వ్యవసాయం, రోజువారి కూలీలపై ప్రజలు నిత్య జీవనం సాగుతుందని గుర్తుచేశారు. సమావేశంలో కీసర మండల సింగిల్ విండో చైర్మన్ రామిడి ప్రభాకర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు బోగారం మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, కీసర శ్రీరామాలయ ఆలయం చైర్మన్ నాయకపు వెంకటేష్, బిజెపి జిల్లా రాగుల అశోక్, బి.ఆర్.ఎస నాయకులు పండుగ శశికాంత్, మోర నాగరాజు, బిజెపి జిల్లా నాయకులు కొల్మ్యారి నాగేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఉప సర్పంచ్ కొల్మ్యారి మహేష్, సింగారం నారాయణ, ఎ.ఎంసి డైరెక్టర్ గన్నేర్ల సత్యనారాయణ, బిజెపి జిల్లా నాయకులు కొలిచెలిమి కృష్ణ, బిజెపి జిల్లా నాయకులు నల్ల వెంకట్ రెడ్డి, బిజెపి మండల నాయకులు అబ్రబోయిన జగన్, 05 రతి 01గోసుల శ్రీనివాస్, అబ్రబోయిన నాగరాజ్ పలువురు పాల్గొన్నారు.

# రోడ్డు ఇలా... ప్రయాణం ఎలా

- ఒకవైపు రోడ్డు.. మరోవైపు కంకర.. ● దూరం 1.2 కిలో మీటర్లు ● నిర్మాణ వ్యయం రూ.2.80కోట్లు ● రెండేళ్లు గడుస్తున్నా పూర్తికాని సీసీ రోడ్డు ● ఇబ్బందులకు గురవుతున్న ప్రయాణికులు



అసంపూర్తిగా వదిలేసిన రోడ్డు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 05)ః ప్రజల రవాణా సౌకర్యార్థం మండల కేంద్రం ప్రధాన చౌరస్తా నుంచి గ్రామ శివారు వరకు 1.2 కిలో మీటర్ల దూరానికి డివైడర్ తో కూడిన సీసీ డబుల్ రోడ్డు నిర్మాణానికి 2022లో ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అందుకు రూ. 2కోట్ల 80లక్షల నిధులతో అదే ఏడు మార్చి 2వ వారంలో పనులు ప్రారంభించింది. కానీ.. ఏడాది పూర్తయ్యే నాటికి ఒక వైపు మాత్రమే సీసీ వేసి, మరోవైపు కంకర పోసి వదిలేశారు. దీంతో ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తున్న వాహనాలు మొత్తం.. ఒకవైపు నుంచే పరుగులు తీస్తుండటంతో ట్రాఫిక్ కష్టాలు ఎదురవుతున్నాయి. ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇలా సింగిల్ రోడ్డులో రాకపోకలు ఎట్లా కొనసాగించాలని వాహనదారులు వాపోతున్నారు.

**దుమ్ముధూళితో ఇబ్బంది...**

రహదారుల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలుకృషి చేస్తున్నా.. మండల కేంద్రంలో సీసీరోడ్డు నిర్మాణపు పనులు నత్తనడకన నడుస్తున్నాయని, పనులు చేపట్టి రెండేళ్లు అయినా పూర్తి కాలేదని వ్యాపారులు పేర్కొన్నారు. రోడ్డు పూర్తి చేయడా నికి ఇంకా ఎంతకాలం పడుతుందని అసహనం వ్యక్తంచేస్తున్నారు. కంకర రోడ్డులో కొద్దోగొప్పో వెళ్తున్న వాహనాలతో ఇబ్బందిగా ఉందని, దుమ్ముధూళి గాలిలో లేచి వెనకాల వస్తున్న వాహనదారులతో పాటు, ప్రయాణికులు, రోడ్డు పక్కన దుకాణదారులకు, నివాసం ఉన్నవారికి ఇబ్బందిగా ఉందని పలువురు పేర్కొన్నారు.



దుకాణ యజమాని మహేష్



వాహన దారుడు చందు

**పాలకులకు పట్టదా..?** మండల కేంద్రం అంటే పరిసర ప్రాంత గ్రామాలకు కూడలి. అలాంటి ప్రాంతంలో రోడ్డు నిర్మాణంలో ఇంత అలసత్వం జరుగుతున్నా.. పట్టించుకునే వారు కరువయ్యారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. మండల కేంద్రంలోనే ఇలా ఉంటే.. ఇక పల్లె ల దారుల పరిస్థితి ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికై నా పాలకులు, అధికారులు స్పందించి సీసీరోడ్డు నిర్మాణం పూర్తిచేసి, సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. అసంపూర్తి రోడ్డుతో... రోడ్డు నిర్మాణం చేపట్టి రెండేళ్లు గడిచినా పూర్తి కాలేదు. ఒక వరుస పూర్తి చేసి, మరోవైపు కంకర పోసి వదిలేశారు. దీంతో మండల కేంద్రంలో వాహ నాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. సింగిల్ రోడ్డులో పరుగులు తీస్తున్న వాహనాలతో రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి, మరోవైపు రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి.

అనారోగ్యానికి గురవుతున్నాంః రమేష్

రోడ్డు నిర్మాణం చేపట్టి సంవత్సరాలు గడుస్తున్న రోడ్డుపనులు పూర్తి చేయకపోవడంతో వాహనాలు వెళ్లే క్రమంలో దుమ్ము దులి షాపులోకి చేరి అనారోగ్యానికి గురి కావడం జరుగుతుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలి.

# స్వచ్ఛదనం..పచ్చదనంపై అవగాహన ర్యాలీ




విజయపురి కాలనిలో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న కౌన్సిలర అనీత.

కీసర,మేజర్‌న్యూస్ఃనాగారం మున్సిపాలిటీ 9వ వార్డు లొ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంపై స్థానిక కౌన్సిలర్ కొమ్మిరెల్లి అనీతసుదాకర్‌రెడ్డి అవగాహన ర్యాలీ నిర్వహించారు. సోమవారం నాడు ముందుగా 9వ వార్డులోని విజయపురి నగర్ కాలనీలోని రోడ్లు, పార్కు పరిసరాలు శుభ్రం చేసిన ఆమె అనంతరం కాలనీవాసులతో ర్యాలీగా బయలుదేరి కాలనీలోని అంగన్వాడీ లొ తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు సత్యంరాజు, వార్డు ఆఫీసర్ సంద లక్ష్మి, బిల్ కలెక్టర్ బిక్షపతి, రజిత, అంగన్వాడీ టీచర్ రజిని, కాలనీ వాసులు చెండి శ్రీనివాస్, కటికెలా యాదయ్య, యాదగిగి,శ్రీనివాస్,అన్నంరాజు శంకరయ్య,రేణుకుంట్ల అంశాక్, మున్సిపాలిటీ సానిటరీ జవాన్ అయ్యగారి కుమార్, కాలనీ వాసులు, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యాలాల నూతన తహసీల్దార్‌గా అంజయ్య



యాలాల మేజర్ న్యూస్ (ఆగస్టు 05)ః జనగామ జిల్లా నుండి బదిలీపై వచ్చి యాలాల మండల తహసీల్దార్‌గా అంజయ్య బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన తహసీల్దార్ మునిరోద్దీన్ వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ... ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటు రెవెన్యూ పరమైన సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## నూతన డిప్యూటీ తహసీల్దార్‌గా నరేష్ గౌడ్



యాలాల మేజర్ న్యూస్ (ఆగస్టు 05)యాలాల్ మండల నూతన డిప్యూటీ తహసిల్దార్‌గా నరేష్ గౌడ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్ నుండి ఆయన బదిలీపై యాలాల వచ్చారు. గతంలో ఇక్కడ పనిచేసిన డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మణ్ నాయక్ హైదరాబాద్ ఖైరతాబాద్ కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలవాసులకు మెరుగైన సేవలు అందేలా తన వంతు సహకారం అందిస్తానని ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటు రెవెన్యూ పరమైన సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## దోమలో స్వచ్ఛత -, పచ్చదనం కార్యక్రమం



గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం.

దోమ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 05)ః స్వచ్ఛతా -, పచ్చదనం పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఐదు రోజులు పాటు ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమం సోమవారం దోమ మండల కేంద్రంలో ప్రారంభం అయింది తొలి రోజు విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి చెట్లు నాటారు. ఐదు రోజుల పాటు షెడ్యూలు ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలని ఎంపిడిఓ మహేష్ బాబు, తహశీల్దార్ పురుషోత్తం, వ్యవసాయ అధికారి ప్రభాకర్ రావు, లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కె.రాజిరెడ్డి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి మాజీ డైరక్టర్ యాదయ్య గౌడ్, ఎంపీఓ సోమలింగం, వైద్యాధికారి రజిత, మహిళ సంఘం అధ్యక్షులు జ్యోతి, కార్యదర్శి చంద్ర శేకర్, గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.

## తిమ్మాయిపల్లిలో స్వచ్ఛత - పచ్చదనం కార్యక్రమం



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

దోమ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 05)ః దోమ మండల పరిధిలోని తిమ్మాయిపల్లి గ్రామంలో స్వచ్ఛతా పచ్చదనం పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఐదు రోజులు పాటు ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమంలో సోమవారం నాడు తిమ్మాయిపల్లి గ్రామంలో ప్రారంభం అయింది. తొలి రోజు విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి చెట్లు నాటారు ఐదు రోజుల పాటు షెడ్యూలు ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలని కార్యదర్శి వాణి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆంజి, బాబర్, అంగన్వాడి టీచర్ రాణి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులుతదితరులు పాల్గొన్నారు.

సూర్య

మంగళవారం
6 ఆగస్టు 2024

# మణికొండ మున్సిపల్‌లోని స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంపై అవగాహన







మణికొండ, మేజర్ న్యూస్(ఆగస్టు 05)ః మణికొండ మున్సిపల్‌లోని స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం మున్సిపల్‌లోని అల్కాపూర్ చింత చెట్టు సర్కిల్ నుండి మణికొండ పురపాలక సంఘం వరకు స్వచ్ఛదనం పచ్చదనంపై మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్, చైర్మన్ నరేందర్ ఆద్వర్యంలో ర్యాలీ నిర్వహించగా ముఖ్యఅతిధిగా స్థానిక ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్‌లని 13వ వార్డు లక్ష్మీనగర్ కాలనీలోని పిచ్చిమొక్కలు మరియు జంగల్ క్లీయర్ చేయడం, 16వ వార్డులోని ఎం ప్లాయిస్ కాలనీలో తడి చెత్త పొడి పోడి చెత్త వేరు చేసే విషయమై మరియు డెంగ్యూ నివారణపై ప్రజలకు అవగాహాన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీరు ఆగి ఉన్న ప్రదేశాలలో చెట్లు పెంచకుండా చూడాలని అన్నారు. అనంతరం స్కూల్ విద్యార్థులతో ప్లకార్డులు చూపిస్తూ ప్రజలకు మరింత దగ్గరగా అవగాహాన కల్పించామన్నారు. స్థానికులు ప్రతి ఒక్కరు వారి వారి ఇండ్లలో నీరు నిల్వ ఉన్న డ్రమ్ములు, పూల కుండీలలో క్లీన్ చేసుకొవాలని అన్నారు. దొమల నివారణ కోసం ఇవన్ని పాటించాలని తద్వార రోగాలను అరికట్టవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, మున్సిపల్ మేనేజర్ శ్రీధర్, సినియర్ అసిస్టెంట్ రవికుమార్, ఈఈ. సంపత్, మున్సిపల్ జవాన్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పాటల ద్వారా ప్రజా చైతన్యాన్ని తీసుకువాలి : ముత్యాల యాదిరెడ్డి



అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (ఆగస్టు-05) : అణిచివేత, దోపిడి, అన్యాయాలకు గురి అవుతున్న ప్రజల్లో పాటల ద్వారా ప్రజా చైతన్యాన్ని తీసుకురావాలి రంగారెడ్డి జిల్లా ప్రజానాట్య మండలి నిర్మాణ బాద్యులు ముత్యాల యాదరెడ్డి అన్నారు. సోమవారం తెలంగాణ ప్రజానాట్య మండలి అబ్దుల్లాపూర్‌మెట్ మండల నిర్మాణ మహాసభను రంగారెడ్డి జిల్లా ప్రజానాట్య మండలి కార్యదర్శి వేణుగోపాల చారి ఆధ్వర్యంలో సోమవారం కుంట్లూర్ రావినారాయణ రెడ్డి నగర్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా హాజరైన ముత్యాల యాదిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్రాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ప్రజలు తెలియజేసేందుకు కళాకారులు ముందుండాలన్నారు. పాటతోనే ప్రజలు మోసపోతున్న విషయాన్ని తెలియజేయాలని సూచించారు. పాటల ద్వారా అతి త్వరగా ప్రజలు తమకు జరుగుతున్న అన్యాయాన్ని పసిగడుతారన్నారు. ప్రజా వ్యతిరేక విధానాల పైనే నిరంతరం ప్రజలను చైతన్యం చేసే దిశగా ప్రజానాట్య మండలి కళాకారులు కృషి చేయాలని ఆయన సూచించారు. అనంతరం తెలంగాణ అబ్దుల్లాపూర్‌మెట్ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సికిరాల శేఖర్, ఉపాధ్యక్షుడుగా సరస్వతి, మండల ప్రధాన కార్యదర్శిగా ముచ్చపోతు రాము, సహాయ కార్యదర్శిగా దసరి బాస్కర్ కోశాధికారిగా పడాల మహేందర్‌తో పాటు మరో 12 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

# తెలంగాణలో రాబోయే రోజులో బీఆర్ఎస్ ప్రభూత్వమే







శంషాబాద్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 05) : శంషాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో మండలంలోని సుల్తాన్పల్లి, కవ్వగూడ, చౌదర్గూడ గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దిద్యాల శ్రీనివాస్, డీసీసీబి సభ్యులు సతీష్ కుమార్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మోహన్ రావ్, కొనమొల శ్రీనివాస్, గౌస్పాష, రాజశేకర్ గౌడ్, శంకర్‌రెడ్డిలు ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు... బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎప్పుడు అండగా మేముంటాం ఎవరూ అద్దైర్య పడకూడదు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా నిరంతరం పార్టీ కార్యకర్తల కోసం అందుబాటులో వుంటామని రాబోయే రోజులో తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ మాత్రమే అధికారంలోనికి వస్తుంది. ప్రజలను ఆరు గ్యారంటీలతో మోసంచేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రేస్ పార్టీని ప్రజలు తీవ్రంగా అసమించుకుంటున్నారన్నారు. బీఆర్ ఎస్ కార్యకర్తలు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ ఎన్నికల్లో ఎక్కువ స్థానాలో విజయం సాధించి మన సత్తా చాటాలని కార్యకర్తలకు ఉత్తేజానిచ్చారు. ఈ కార్యక్రమంలో సుల్తాపల్లి, కవ్వగూడ, చౌదర్‌గూడ గ్రామ బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మొక్కల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షస్త్ర సాధ్యం
## తహశీల్దార్ రవీంద్ర నాథ్‌దత్తు



అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (ఆగస్టు-05) : ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అబ్దుల్లాపూర్‌మెట్ మండల తహశీల్ధార్ రవీంద్ర నాథ్ దత్తు అన్నారు. సోమవారం మండల పరిధి అనాజ్‌పూర్ గ్రామంలో చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమానికి తహశీల్దార్‌తో పాటు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుకా మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిదిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి గాయత్రినగర్ సాయిబాబా మందిరం ముందు మొక్కలు నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ నానాటికి పెరుగుతున్న కాలుష్యంతో వాతావరణ సౌమతుల్యం దెబ్బతినకుండా ఉండాలంటే మొక్కలు పెంచడమే ఏకైక మార్గం అన్నారు. గ్రామాల్లో ఖాళీ ప్రదేశాలు, పాఠశాలు, ప్రభుత్వ భవనాలు, లేఅవుట్ పార్కు స్థలాల్లో చెరువు కట్టలు, కాల్వల వెంట విరివిగా మొక్కలు నాటాలని సూచించారు. కరువు పరిస్థితులను నివారించాలంటే మొక్కలను తప్పని సరిగా పెంచాలన్నారు. భూవాతావరణం విషతుల్యం కాకుండా ఉండేందుకు చెట్లు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. మొక్కల పెంపకాన్ని ఒక యుద్దంలా చేపడితేనే పర్యావరణ పరిరక్షణ సాధ్యం అవుతుందన్నారు. మొక్కలు నాటగానే సరిపోదని ప్రతి ఒక్కరు వాటిని సంరక్షించే బాద్యత తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఏళ్ల బాల్‌రెడ్డి, ఏళ్ల నరేందర్ రెడ్డి, పాలెం శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ సిలివేరు యాదయ్య, పంచాయతీ కార్యదర్శి సూరిబాబు, సిబ్బంది, ఉపాధి హామి కూలీలు పాల్గొన్నారు.

# చదువు అనేది తరిగిపోని ఆస్థి

★ శ్రీమాన్ స్కూల్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ పాఠశాలలో సర్టిఫికెట్ల అందజేత



బాలాపూర్ మేజర్ న్యూస్( ఆగస్టు 05): శ్రీమన్ స్కూల్ డిఫెన్స్ ఎడ్యుకేషన్ విద్యాలయంలో ఈ ఏడాది చదువు పూర్తయిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నంది హిల్స్ శ్రీమాన్ స్కూల్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ అండ్ డైరెక్టర్ తుమ్మల రవీందర్ రెడ్డి నేతృత్వంలో చదువు పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు సోమవారం అందజేశారు. ఈకార్యక్రమాన్నికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రచార కార్యవర్గ సభ్యులు సామెడీ గోపాల్ రెడ్డి హాజరై బహుమతులు సర్టిఫికెట్లు ఆయనతో పాటు ట్రాన్స్ పోర్ట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సీ ఐ రామబ్రహ్మం తెలంగాణ యువజన కాంగ్రెస్ కార్యదర్శి సామిడి సాయి చరణ్ పాల్గొని పలువురి విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు .అనంతరం సామెడి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ.... చదువు అనేది తరిగిపోని ఆస్తి అని చదువు ఏ వయసులోనైనా కానీ చదువుకుంటే ఈ దేశ భవిష్యత్తు మార్చవచ్చు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీమన్ విద్యార్థి విద్యార్థులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# దళిత మహిళను కొట్టిన పోలీసును సస్పెండ్ చేయ్యాలి

–ఎస్సీఎస్టీ కమీషన్ మాజీ సభ్యులు చిల్కమర్రి నర్సింహా



శంషాబాద్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 05) : దళిత మహిళను దారుణంగా కొట్టిన షాద్‌నగర్ పోలీసులను వెంటనే సస్పెండ్ చేసి చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఎస్సీఎస్టీ కమీషన్ మాజీ సభ్యులు చిల్కమర్రి నర్సింహా శంషాబాద్ డీసీపీకి లికిత పూర్వక వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు... పొట్టకూటి కోసం కూలీనాలి చేసుకుని తమ పిలల్లన్ని పోశించుకునే షాద్‌నగర్ జానంపేటకు చెందిన బీమయ్య అతని భార్య సుజాతలను ప్రైవేటు వైధ్యుడు నాగేందర్ తన ఇంట్లో బంగారం 2లక్షల డబ్బును దొంగిలించారని వారిపై ఫిర్యదు చేయడంతో... ఇంటికి వేసిన తాళాలు వేసినట్టే వున్నాయి బీరువా తాళాలు వేసింది వేసినట్టే వున్నాయి అయినా... పోలీసులు దళిత మహిళ అని చూడకుండా సుజాతను ఆమే భర్తని బీమయ్యను దారుణంగా కొట్టి హించడం దారుణమైన చర్యఅని దీని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దర్యాప్తుచేసి నేరారోపణ నిర్ధారించాలి కాని ఇలా కొట్టే అధికారంలేదని అన్నారు. ఈ దాష్టికానికి పాల్పడిన సీఐ రామిరెడ్డిని ఆయన టీంలో వున్నవారందరినీ వెంటనే విధుల నుండి తప్పించాలి వారిపై చట్టపరమైన కఠన చర్యలు తీసుకోవాలని డీసీపీకి వినతి పత్రం సమర్పించారు.

# పరిసరాల పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలి

★ మాజీ సర్పంచ్ గౌర ప్రభాకర్




కందుకూరు, మేజర్ న్యూస్ ( ఆగస్టు 05): గ్రామ పరిసరాల పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలని మాజీ సర్పంచ్ గౌర ప్రభాకర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సోమవారం కందుకూరు మండలం గుమ్మడవెల్లిలో గ్రామప్రత్యేక అధికారి, మహిళా సంఘాల ఆధ్వర్యంలో ర్యాలి నిర్వహించి అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. వ్యక్తిగత పరిశుభ్రతను పాటించి సీజనల్ వ్యాధులు రాకుండా కాపాడుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీశైలం, కారోబార్ శంకర్, అంగన్‌వాడి టీచర్లు, మహిళా సంఘాల సభ్యులు, ఆశావర్కర్లు, పీల్డ్ అసిస్టెంట్,మాజీ వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మెదడువాపు నివారణకు టీకాలు వేయించాలి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 5) ః మెదడు వాపు వ్యాధిని అరికట్టేందుకు 9నెలల పిల్లల నుంచి 15సంవత్సరాల పిల్లలకు జేఈ టీకాలు వేయించాలని మండల ప్రత్యేకాధికారి విజయలక్ష్మి అన్నారు. చేవెళ్ల అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం మెదడువాపు నివారణకు పిల్లలకు జేఈ టీకాలు వేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.... మెదడువాపు వ్యాధి ప్లావి వైరస్, దోమల కాటు, పందులు, హేరాన్ పక్షులలో వైరస్ ఉంటుందన్నారు. మెదడువాపు లక్షణాలు ఏర్పడితే తలనొప్పి, వాంతులు, జ్వరం, గందరగోళం, మెడ బిగుసుకుపోవడం, మాట్లాడడానికి రాకపోవడం, మూర్ఛవ్యాధి, పక్షవాతం, కోమా, చనిపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయన్నారు. వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో హిమబిందు, పంచాయతీ సెక్రటరీ రాఘవేందర్, మాజీ సర్పంచ్ శైలజాఆగిరెడ్డి, ఏఎన్ఎం స్వర్ణలత, అంగన్‌వాడీ టీచర్స్ ప్రవీణ, ఉమారాణి, ఆశా కార్యకర్తలు, ఐకేపీస్వరూపరాణి తదితరులు ఉన్నారు.

# తాండూరు ప్రాంతం అభివృద్ధి కోసం ఎన్ని నిధులైన ఇస్తాం

● వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రులు ● అభివృద్దే తమ ప్రభుత్వజా ధ్యేయం: స్పీకర్, మంత్రులు వెల్లడి



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చెస్తున్న దృశ్యం

తాండూరు మేజర్ న్యూస్ (ఆగస్ట్ 05): తాండూరు ప్రాంతం అభివృద్ధి కోసం ఎన్ని నిధులైన ఇస్తాం అని రాష్ట శాసన సభ స్పీకర్ ప్రసాద్ కుమార్, రాష్ట మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి లు పేర్కొన్నారు. అన్నీ రంగాలలో అభివృద్ధి సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు వారు పేర్కొన్నారు. తాండూరు పట్టణంతో పాటు ఈ సెగ్మెంట్ లో నీ వివిధ చోట్ల పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు తాండూరు పట్టణం వైపు నుండి వెళుతున్న మహబూబ్ నగర్.. చించోల్లీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. దాదాపుగా ముప్పై ఇదు కొట్ల రూపాయలతో నాలుగు లైన్ల రోడ్డు, బ్రిడ్జి నిర్మాణం పనులను చేపట్టనున్నారు. తాండూరు నుండి వికారాబాద్ వరకు మొదటి వరుస



మొక్కలు నాటుతున్న దృశ్యం

నుండి రెండు వరుసల రోడ్డుగా నిర్మాణం చేపట్టే పనులను శంకుస్థాపన చేశారు. ఇందుకు గాను ఎనబై కోట్ల ఎనబై లలక్ష ల రూపాయాలు వెచ్చించనున్నరు. అలాగే తాండూరు టౌన్ లో నీటి పథకానికి, సీసీ రోడ్లు, సెంట్రల్ లైటింగ్ పనులకు శంకుస్థాపన చేశారు. జీన్ గుర్తి, చంద్ర వంచ, జంటి పల్లీ, కంద నెల్లీ, దగ్గర చేపట్టనున్న కరెంట్ సబ్ స్టేషన్ లకు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమాల్లో తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, రోడ్ల భవన ల శాఖ కార్యదర్శి హరిచందన, కలెక్టర్ ప్రతీక్ జైన్, చీఫ్ ఇంజనీర్ మోహన్ నాయక్, ఎస్ సి వసంత నాయక్, ఇఇ శ్రీదర్, తో పాటు మార్కెట్ కమిటి ఛైర్మన్ బాల్ రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ స్వప్న, మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి, నేతలు కరణం పురుషోత్తం రావు, మురళీ కృష్ణ గౌడ్, ధార సింగ్, కౌన్సిలర్స్ విజయ దేవి రంగారావు, నీరజ బాల్ రెడ్డి పాల్గొన్నారు.అనంతరం స్పీకర్ ప్రసాద్ కుమార్ మంత్రులు శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డిలు మొక్కలు నాటారు.

# ప్రజావాణికి 141 ధరఖాస్తులు

● వచ్చిన ధరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలి
● అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



ఫిర్యాదులను స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఆగస్టు 05): ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా ఆదన పు కలెక్టర్ లింగ్య నాయక్ అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 141 ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్క రించాలని ఆయన తెలిపారు. ప్రజావాణి కారిక్ర మంలో వివిధ శాఖలకు సంబంధించిన వాటిని ఆశాకల అధికారులు సమస్యలు పరిష్కార మ యెలా చూడాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్ర మంలొ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తదితర అధికారులు పాల్గొన్నారు.

# విద్యుత్ సబ్ స్టేషన్‌ల నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన మంత్రులు



అభివృద్ధి పనులకు శంకుస్థాపనచేస్తున్న దృశ్యం

తాండూరు రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 05): తాండూరు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు స్థానిక ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డితో కలిసి శంకుస్థాపనలు చేశారు. వాటిలో తాండూరు మండలం జినుగుర్తి గ్రామంలో 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ రూ. 2.48 కోట్లతో, చంద్రవంచ 33/11 కెవి విద్యుత్ స్టేషన్‌కు శంకుస్థాపనకు రూ. 2.34 కోట్లు, కందనెల్లి 33/11 కెవి విద్యుత్ స్టేషన్ కు శంకుస్థాపన రూ. 2.43 కోట్లతో, జుంటుపల్లి 33/11 కెవి విద్యుత్ స్టేషన్ రూ. 2.99 కోట్ల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య ఛైర్ పర్సన్ కల్వ సుజాత గారు, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు



ఉత్తమ్ చానీద్ గౌతపూర్ రాంచేంద్రారెడ్డి, రాసున్నం మల్ రెడ్డి, జింన్ గుర్తి ప్రవీణ్ గౌడ్, అంజాత్, విద్యుత్ శాఖ ఎస్ ఈ వికారాబాద్ బి సంజీవరెడ్డి, ఈఈ నిర్దోషి రెడ్డి, తాండూర్ డివిజన్ డి ఈ భాను ప్రసాద్ ఏడి ఆదినారాయణ ఏఈ వెంకట్ నాయుడు,, ఏడి సివిల్ రైడ్ రవికుమార్ భుజాలప్ప గౌడ్, రాంచెంద్రయ్య,రవీందర్ గౌడ్, రాందాస్, కర్ర మే శ్రీనివాస్ శ్రీనివాస్, మేఘనత గౌడ్, హర్షవర్ధన్ రెడ్డి, మహేంద్ర రెడ్డి, చేంగోల్ రాము, శరన్ బసప్ప, ఎంపీటీసీ రాజ్ కుమార్, శివ కుమార్, శివ కుమార్ ఖంజాపూర్ ఎంపీడీఓ విశ్వ ప్రసాద్, ఏ పి ఓ నరోత్తమ్ రెడ్డి తదితరులుపాల్గొన్నారు.

# 25వ వార్డులో స్వచ్ఛదనం పచ్చదనం ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 05): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఛైర్ పర్సన్ సొంత 25 వార్డులో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని ర్యాలీతో ప్రారంభించారు. ఈ ర్యాలీలో వికారాబాద్ మున్సిపల్ ఛైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ పాల్గొని స్వచ్ఛదనం పచ్చదనంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, స్థానిక నాయకులు, శానిటేషన్ ఇంచార్జ్ ఎస్సై యేసు, మున్సిపల్ సిబ్బంది రామకృష్ణ, వినోద్, మహిపాల్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రీనివాస్, నారాయణ స్కూల్ విద్యార్థులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# త్రాగునీరు కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలి

● మున్సిపల్ ఛైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల



డ్రైనేజీని పైప్‌లైన్‌ను పరిశీలిస్తున్న ఛైర్‌పర్సన్

వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 05): వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 30వ వార్డు ఇందిరానగర్ లో యుజిడి సమస్యతో త్రాగునీరు కలుషితం అవుతుందని స్థానిక కౌన్సిలర్ బొండాల సువర్ణ, ఛైర్ పర్సన్ మంజుల రమేష్ దృష్టికి తీసుకురావడంతో ఛైర్ పర్సన్ ఇంద్రానగర్ లో పర్యటించి సమస్యను పరిశీలించారు. ఈ సందర్భంగా పట్టణంలో యుజిడి లీకేజీలు, త్రాగునీరు కలుషితం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్, వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ చిగులపల్లి రమేష్ కుమార్, మెప్మా వెంకటేష్, నాయకులు బోండాల శ్రీనివాస్, రంగరాజ్, వసంత్, మున్సిపల్ సిబ్బంది నాగేందర్, యాదయ్య, జవాన్ రాజు, రాఘవేందర్, ఆర్పి స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# మంబాపూర్‌లో ఘనంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు



జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

పెద్దెముల్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 05): తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు కోట్ పల్లి మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ సాయిని నారాయణ్ రెడ్డి ఆధ్వర్యంలో మంబాపూర్ గ్రామంలో ఘనంగా జరిగాయి. జన్మదిన వేడుకల్లో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పాల్గొని.. ఎమ్మెల్యే తొ కేక్ కట్ చేయించారు. నాయకులు అంతా కలిసి ఎమ్మెల్యే, స్పీకర్, మంత్రి కి ఘజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ అంజయ్య, జిల్లా మహిళా అధ్యక్షురాలు శోభరాణి, మాజీ డి సి సి బి ఛైర్మన్ లక్ష్మారెడ్డి, గాజిపూర్ నారాయణ్ రెడ్డి, ఉత్తమ్ చంద్ జనార్ధన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ దారా సింగ్, సాయిని శ్రీనివాస్ రెడ్డి, యువ నాయకులు మహిపాల్ రెడ్డి, ఉప్పర మల్లేశం, కోహిర్ రవి, ఎల్లా రెడ్డి, రియాజ్, నాగులపల్లి శేఖర్, మోహన్ రెడ్డి, బుద్దారం వెంకటయ్య, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, హర్షవర్ధన్ రెడ్డి మైపూస్,యాదప్ప తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతనం-పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

● ఎంపీడీవో పాండు



పూడూరు మేజర్ న్యూస్ (ఆగస్టు 05): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమాన్ని మహిళా సంఘాలు యువకులు నాయకులు అందరూ భాగస్వాములై విజయవంతం చేయాలని ఎంపీడీవో పాండు అన్నారు. సోమవారం మండల పరిధిలోని తిరుమలపూర్ గ్రామంలో గ్రామ సభ ఏర్పాటు చేసి గ్రామస్తులతో కలిసి ర్యాలీ నిర్వహించారు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. నీటి నిల్వలు లేకుండా మురుగు కాలువలు ట్యాంకులు శుభ్రపరుచుకోవాలని అన్నారు. ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రత్యేక కార్యచరణలతో నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గోవిందు, ఆశా వర్కర్ శోభ రాణి ,అంగన్వాడీ టీచర్ పద్మ, ఫీల్డ్ అసిస్టెంట్ భాను, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# 60 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

● అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి పొంగులేటి ● పెద్ద ఎత్తున పాల్గొన్న నాయకులు



రోడ్డు పనులకు శంకుస్థాపనచేస్తున్న స్పీకర్, మంత్రి పొంగులేటి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఆగస్టు 05)ః వికారాబాద్ నియోజకవర్గంలో సోమవారం రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, రెవెన్యూ, గృహ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు 60 కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. వికారాబాద్ పట్టణంలోని ఆలంపల్లి నుండి రాళ్లచిట్టంపల్లి వరకు డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు 12 కోట్ల వ్యయంతో, వికారాబాద్ పట్టణ కేంద్రంలో 4 సూటెడ్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నిర్మాణానికి 6 కోట్ల వ్యయంతో అదేవిధంగా మర్పల్లి నుండి కోట్ పల్లి వరకు వివిధ అనుసంధాన రోడ్ల నిర్మాణానికి 42 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మాణ పనుల శంకుస్థాపనలు గావించారు. ముందుగా జిల్లా పర్యటన విచ్చేసిన శాసనసభ సభాపతి, మంత్రికి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సభాపతి, మంత్రి పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమ్మాల్లో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, రోడ్లు భవనాల శాఖ కార్యదర్శి హరిచందన, ఇంజనీర్ ఇన్ చీఫ్ మోహన్ నాయక్, ఎస్ ఈ వసంత నాయక్, ఇంచార్జ్ ఇఇ శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, వైస్ చైర్మన్ శంషాద్ బేగం, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు..

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించాలి

● మేడ్చల్ కలెక్టర్ గౌతమ్



ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్ గౌతం



ప్రజావాణిలో పాల్గొన్న అధికారులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 05)ః ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ ఆదేశించారు.స్టేట్ లెవెల్ ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను శీఘ్రంగా పరిశీలించి పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. జిల్లా స్థాయిలో పరిష్కారం కానివి ప్రభుత్వ నిర్ణయంపై అదారపడి వుంటే అటువంటి దరఖాస్తులను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు , అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి , డిప్యూటీ కలెక్టర్ సైదులు తో కలిసి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో (108) దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఊర పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన, బోనాల గోడ పత్రిక ఆవిష్కరణ

● గ్రామస్థులతో కలిసి గోడ పత్రిక ఆవిష్కరణ
● ఆలయ ధర్మకర్త వెదిరె పాండు రంగారెడ్డి



గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న గ్రామస్థులు

మంచాల, మేజర్ న్యూస్ (ఆగస్టు 05) : మండలంలోని ఆరుట్ల గ్రామంలో సోమవారం గ్రామస్థులతో కలిసి ఊర పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన, బోనాల గోడ పత్రికను ఆవిష్కరించినట్లు ఆలయ ధర్మకర్త వెదిరె పాండు రంగారెడ్డి తెలిపారు. గ్రామంలో నూతనంగా ఆలయాన్ని నిర్మించినట్లు ఆయన తెలిపారు. ఈ నెల 10న గణపతి పూజతో మొదలై 11(ఆదివారం) రోజున బోనాలు సమర్పించనున్నట్లు తెలిపారు. కావున గ్రామస్థులందరూ భక్తి శ్రద్ధలతో అమ్మవారికి తమ మొక్కులు సమర్పించుకోవాలని అన్నారు. శని, ఆదివారం రెండు రోజులు గ్రామస్థులందరు పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు కొల్లోజు పెంటాచారి, మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, అనంగళ్ల యాదయ్య, సుంకరి పాండు, మాజీ ఉపసర్పంచ్ పాండాల జంగయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీలు చీరాల రమేష్, కావలి శ్రీనివాస్ , మధుసూదన్ రెడ్డి, గుడిమల్ల చంద్రయ్య, మాద్గుల కృష్ణ, మార బీరప్ప, దాసరమోని మారయ్య, కావలి బుగ్గరాములు, రావుల భాషయ్య తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై మంత్రికి వినతి

● సమాచార, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేసిన టీయుడబ్ల్యూజె-ఐజెయు నాయకులు



మంత్రికి సమస్యలు తెలుపుతున్న యూనియన్‌నాయకులు శ్రీధర్

వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 05)ః వికారాబాద్ జిల్లాలో పనిచేసే జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర సమాచార, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి టియుడబ్ల్యూజె-ఐజెయు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీధర్ కోరారు. సోమవారం రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ తో కలిసి జిల్లాలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి వచ్చిన ఆయన కు వినతి పత్రం అందజేశారు. జిల్లాలోని జర్నలిసస్టుందరికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టిసీ బస్సులలో ఉచితంగా ప్రయాణించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. మున్సిపల్ సర్వసభ్య సమావేశానికి జర్నలిస్టులకు అనుమతి ఇవ్వాలని కోరారు. అదేవిధంగా జర్నలిస్టులకు ఇచ్చిన హెల్త్ కార్డులు అన్ని కార్పొరేట్ ఆసుపత్రులలో పని చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి మంత్రి శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ, టియుడబ్ల్యూజె-ఐజెయు రాష్ట్ర నాయకులు పలుమార్లు తనను కలిశారని, త్వరలో తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, తాండూర్ ఎంఎల్ఎ మనోహర్ రెడ్డి, జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యుడు ఆర్ఎం గిరీశ్వర స్వామి, సీనియర్ జర్నలిస్టులు ప్యాట రవి, షఫీ, మహేందర్, వైద్యనాథ్, మహేష్, అశోక్, వెంకటేష్, శ్రీకాంత్, గైబుల్, బాలయ్య, సత్యం, కృష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి జన్మ దిన శుభాకాంక్షలు చెప్పిన విఠల్ నాయక్

● పుష్పగుచ్ఛంతో విషెష్ చెప్పిన విఠల్ నాయక్



ఎమ్మెల్యే కు విషెష్ చెప్పిన విఠల్ నాయక్

తాండూరు మేజర్ న్యూస్ (ఆగస్ట్ 05)ః తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి జన్మ దినం సందర్భంగా సోమవారం నాడు తాండూరు మార్కెట్ కమిటి మాజీ ఛైర్మన్ విఠల్ నాయక్ జన్మ దిన శుభాకాంక్షలు చెప్పారు. హైదరాబాద్ నగరంలోని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి నివాసానికి చేరుకొని. పుష్పగుచ్ఛం అందజేసి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి జన్మ దిన శుభాకాంక్షలు చెప్పారు. శాలువాతో సన్మానం చేసి పుష్ప గుచ్చం అందజేసి ఎమ్మెల్యే కు శుభాకాంక్షలు తెలిపారు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి విషెష్ చెప్పిన వారిలో కాంగ్రెస్ పార్టీ కి చెందిన సీనియర్ నేత రా ఘాపూర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# శిథిలావస్థకు చేరిన వంతెనపై ఎమ్మెల్యే స్పందన

● అధికారులతో తాత్కలిక చర్యలకై పరిశీలన



టేకులపల్లి వాగు వంతెనను పరిశీలిస్తున్న అధికారులు

కొందుర్గు, మేజర్ న్యూస్ ( ఆగష్టు 05 ) : మండల పరిధిలోని ఉత్తరాస్‌పల్లి టేకులపల్లి మద్యన ఉన్న వంతెన శిథిలావవస్థకు చేరడంతో ఈ విషయం తెలుసుకున్న షాద్‌నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ స్పందించారు. పంచాయితిరాజ్ అధికారులను వంతెన ప్రమాదస్థాయిని గుర్తించి తాత్కలిక చర్యలు చేపట్టాల్సిందింగా సూచించడంతో సోమవారం రంగారెడ్డి జిల్లా పంచాయితిరాజ్ డీఈ శ్రీనివాస్, ఏఈ తేజలు, సందర్శించారు. అంతే కాకుండా రాంచెంద్రపురం నుంచి రేగడిచిల్కమర్రి వరకు బీటి రోడ్డు మరమ్మత్తులు ముట్పూర్ గ్రామంలో అసంపూర్తిగా ఉన్న ఎస్సి కమ్యూనిటి హాల్‌ను అధికారులు సందర్శించారు. పనుల స్థాయిని బట్టి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు విన్నవించినట్లు తెలిపారు. తాత్కలిక పరమైన చర్యలు చేపట్టనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తమ్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పహిల్వాన్, మల్లేష్,కనకమామిడి అంజయ్య, రవి, నర్సింహులు, ద్విజేందర్, నర్సింహరెడ్డి, దయాకర్‌రెడ్డి, తదితరులు పాల్గోన్నారు.

# తుక్కుగూడలో స్వచ్ఛధనం పచ్చదనం ర్యాలీ



స్వచ్ఛధనం పచ్చదనం ర్యాలీలో మాట్లాడుతూన్న కమీషనర్ వెంకటరాం

మహేశ్వరం,మేజర్‌న్యూస్(అగస్టు 05): తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రంలో సోమవారం స్వచ్ఛధనం పచ్చదనం పై ప్రజలకు అగాహన కల్పిస్తు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో కమీషనర్ వెంకటరాం మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రతను పాటించాలని అన్నారు. చెత్తను రోడ్లపై వేయరాదని చెత్తను చెత్త ఆటోలోనే వేయాని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో వైస చైర్మన్ వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్లు రెడ్డిగళ్ల సుమన్, రాజమోని రాజు,అధికారులు పర్వతాలు, వెంకట్, వార్డు అధికారులు పారిశుద్ధ కార్మికులు ఆశ వర్కలు తదితరులు పాల్గొన్నారు.

# అగ్గనూర్ గ్రామంలో 'స్వచ్ఛదనం-పచ్చదనం' కార్యక్రమం

● అగ్గనూర్ ప్రత్యేక అధికారి ఎంపీవో యాదయ్య



గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం.

యాలాల మేజర్ న్యూస్ (ఆగస్టు 05)ః మండలం పరిధిలోని అగ్గనూర్ గ్రామంలో స్వచ్ఛదనం-పచ్చదనం' కార్యక్రమం ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టే పచ్చదనం ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి గ్రామాలలో పరిశుభ్రతను పచ్చదనం పెంపునకు బాధ్యతలు చేపడుతున్నట్లు యాలాల ఎంపీవో యాదయ్య తెలిపారు. గ్రామాల్లో స్థానిక నాయకులు స్వయం సహాయక సంఘాల సభ్యులు యువత వార్డు కమిటీ సమావేశం నిర్వహించి ర్యాలీల ద్వారా ఇండ్లలో తడి చెత్త పొడి చెత్త వ్యర్థాలను సేకరించి కంపోస్టును ఉత్పత్తి చేయాలన్నారు. పాఠశాలలో పారిశుధ్యం తోటల పెంపకం వ్యక్తిగత పరిశుభ్రత సీజనల్ వ్యాధులు డెంగు మలేరియా పై స్వయం సహాయక సంఘాల సభ్యులు ఆశ కార్యకర్తలతో కలిసి పాఠశాలల్లో సమావేశం నిర్వహించి అవగాహన పెంచాలన్నారు. కనీసం ఒక్క ఇంటికి ఆరు మొక్కలు ఇంటింటికి పంపించాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఐదురోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నారు. గ్రామాలలో పచ్చదనం పరిశుభ్రత మొక్కలను పెంచడం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి జి,యాదయ్య, అగ్గనూర్ జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు సుధాకర్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మొగులయ్య, అశా కార్యకర్తలు, పారిశుద్ధ్య కార్మికులు యువజన సంఘాల నాయకులు పంచాయతీ కార్యదర్శి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# అధైర్య పడొద్దు...అండగా మేమున్నాం

● మానవత్వం చాటుకున్న ఏసీటీఓలు ● సహ ఉద్యోగికి 4లక్షల 62000 వేలు నగదు అందజేసిన బ్యాచ్ మేట్స్

● అండగా నిలిచిన నాతోటి ఉద్యోగులకు ధన్యవాదములుః ఏసీటీఓ ఉద్యోగి తలారి శంకర్



సహాయం అందజేసిన తోటి స్నేహితులు

నవాబుపేట మేజర్ న్యూస్ (ఆగస్టు 05)ః తెలంగాణ వాణిజ్య శాఖలో అసిస్టెంట్ కమర్షియల్ టాక్స్ అధికారిగా పనిచేస్తున్న వికారాబాద్ జిల్లా నవాబుపేట మండలం లింగంపల్లి గ్రామానికి చెందిన తలారి శంకర్ తండ్రి తలారి నర్సింలు లింగంపల్లిలోని కాంటినెంటల్ ఆసుపత్రిలో సుమారు 20 రోజులు కార్డియాక్ అరెస్ట్ వల్ల అనారోగ్యంతో మరణించారు. వైద్యానికి మొత్తం రూ.20 లక్షల కాగ ఈ విషయం తెలుసుకున్న తోటి 2020 బ్యాచ్ ఏసిటీఓలు అందరూ కలిసి తన తోటి ఉద్యోగి స్నేహితుడి కష్టాన్ని గుర్తించి చేయి చేయి కలిపి రూ. 4,62,000 మిత్రుడికి అందజేశారు. బ్యాచ్ మేట్ కుటుంబానికి, సహ ఉద్యోగికి ఆర్థిక సహాయం చేసి తామున్నామని భరోసానిచ్చారు.



చెక్కును అందజేస్తున్న దృశ్యం.

# కరాటేలో నిత్య సాధన ఉన్నప్పుడే విజాయలు సొంతమైతాయి

● జేకేఏ ఆఫ్ ఇండియా మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గుగులోత్ గోవింద్ నాయక్



విద్యార్థులతో తెలంగాణ చీఫ్ రాపోలు సుదర్శన్, జిల్లా అధ్యక్షుడు గుగులోత్ గోవింద్ నాయక్‌లు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఆగస్టు 05) : కరాటేలో విద్యార్థుల నిత్య సాధనతో పాటు మంచి ప్రోత్సహం ఉన్నప్పుడే ఉన్నత శిఖరాలకు చేరుకోగలరని జపాన్ కరాటే అసోసియేషన్ ఇండియా మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గుగులోత్ గోవింద్ నాయక్ అన్నారు. నల్గొండ జిల్లా నకిరేకల్ లో జపాన్ కరాటే అసోసియేషన్ తెలంగాణ ఆధ్వర్యంలో ఆదివారం 38వ షోటోఖాన్ నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలలో మేడ్చల్ జిల్లా నుండి 75 మంది కరాటే విద్యార్థులు పాల్గొగా కటా, కుమితేలో 20 గోల్డ్ మెడల్స్, 18 సిల్వార్ మెడల్స్, 25 బ్రౌనజ్ మెడల్స్ సాదించి స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం, జేకేఏ కరాటే అసోసియేషన్ తెలంగాణ చీఫ్ రాపోలు సుదర్శన్ చేతుల మీదుగా మెడల్స్ అందుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా గోవింద్ నాయక్ మాట్లాడుతూ పోటీలలో వివిధ రాష్ట్రాలు, జిల్లాల నుండి వేయ్యి మంది కరాటే విద్యార్థులు పాల్గొనగా తమ మేడ్చల్ జిల్లా విద్యార్థులు అత్యధిక మెడల్స్ సాధించడం ఆనందంగా ఉందని, భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయి పోటీలలో విద్యార్థులు పాల్గొనే విధంగా వారికి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేకేఏ మేడ్చల్ జిల్లా అసోసియేషన్ సభ్యులు ఎన్.నాగరాజు, ఆర్.కీర్తన, ఎం.సాయి కిరణ్, ఎస్.కిరణ్, హెచ్.అజిత్, పి.అవనీష్, కె.పృద్వీ తదితరులు పాల్గొన్నారు.

# బుగ్గరామలింగేశ్వర స్వామి దేవాలయంలో శ్రావణ శోభ

● ప్రత్యేక పూజలు చేసిన రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ ● వీరశైవ నిత్యా అన్నదాన ప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించిన శుభప్రద్ పటేల్

వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 05)ః వికారాబాద్ శ్రావణమాసం ఎంతో పవిత్రమైనదని రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ అన్నారు. శ్రావణ మాసం సందర్భంగా అనంతగిరి బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణ మాసంలో భాగంగా బుగ్గ రామలింగేశ్వర ఆలయంలోకి వీరశైవ సమాజం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిత్య అన్న ప్రసాదా కార్యక్రమాన్ని శుభప్రద్ పటేల్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా.. శుభప్రద్ పటేల్ మాట్లాడుతూ.. ఈ మాసంలో అన్నదానం చేయడం ఎంతో గొప్ప విషయమన్నారు. శ్రావణ మాసంలో భక్తి శ్రద్ధలతో పూజలు చేస్తే జీవితంలో ఎదురయ్యే కష్టాల నుంచి బయటపడుతామని అన్నారు. శ్రావణ మాసంలో స్వామి వారి కృప కటాక్షాలతో రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉండాలని శుభప్రద్ పటేల్ ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో వీరశైవ సమాజ ప్రెసిడెంట్ అప్పా విజయ్ కుమార్, బుగ్గ దేవస్థానం ట్రస్ట్ చైర్మన్ ఆత్మలింగం, వీర శైవ సమాజ పెద్దలు వీరన్న, బస్వలింగం పటేల్, విద్యాసాగర్, వీరశం, దాయానంద్ స్వామి, మల్లేశం,సంగప్ప, ఆకుల రమేష్ ,ఉదయ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



అన్నదానం చేస్తున్న దృశ్యం

# మన్నెగూడలో ఘనంగా తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి.

పూడూరు మేజర్ న్యూస్ (ఆగస్టు 05)ః పూడూరు మండల పరిధిలోని మన్నెగూడ చౌరస్తాలో యువ నాయకులు గంగాధర్ గౌడ్ భాస్కర్ రెడ్డిల ఆధ్వర్యంలో తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. వికారాబాద్ నియోజకవర్గం లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్య అతిథిలుగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిలకు స్వాగతం పలికారు. అందులో తాండూరు ఎమ్మెలేయ మనోహర్ రెడ్డి జన్మదినం సందర్భంగా స్థానిక నాయకులు గజమాలతో సన్మానించి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు కడుమూరు ఆనందం, సొసైటీ చైర్మన్ సతీష్ రెడ్డి, కుల్కచర్ల సొసైటీ చైర్మన్ మొగులయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్, డిసిసి ప్రధాన కార్యదర్శిలు శ్రీనివాస్ రెడ్డి, అజీమ్ పటేల్, శ్రీనివాస్, సీనియర్ నాయకులు సత్తార్, అబ్బాస్, మండల మహిళా నాయకురాలు బాలమని అభిమానులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలి

● ఎంపిడిఓ మహేశ్ బాబు



మొక్కలు నాటుతున్న దృశ్యం.

దోమ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 05)ః స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు అన్ని శాఖల అధికారులతో అన్ని గ్రామ పంచాయతీల నందు మహిళా సంఘాలు, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, ఆధ్వర్యంలో ర్యాలీలు, శానిటేషన్, మొక్కలు నాటే కార్యక్రమం , పరిసరాల పరిశుభ్రత పై అవగాహన సదస్సులు నిర్వహించడం, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించడం జరిగినది. దోమ గ్రామంలో పురవీధులలో ర్యాలీ నిర్వహించి మానవహారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ హనుమంతరావు, ఎంపీడీవో హెచ్ .మహేష్ బాబు, తాసిల్దార్ పురుషోత్తం, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రజిత, ఎంపీఓ సోమలింగం, సిహెచ్ఓ, ఎంపీహెచ్ఈఓ ప్రభు లింగం, జడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, వైద్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి టీచర్లు, మహిళా సంఘం అధ్యక్షురాలు జ్యోతి, ఏపిఎం సురేష్, వివోఏలు, మహిళా సంఘాల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు విజయ్ కుమార్, యాదయ్య, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఎంపి సమక్ష్యంలో బీజేపీలో చేరుతున్న ముద్రగణం శ్రీనివాస్.

మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ అద్వర్యంలో ముద్రగణం శ్రీనివాస్ బీజేపీలో చేరారు. నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి నాయకత్వంలో చురుకున్న రాజకీయాల్లో కోనసాగుతున్న నాయకుడు ముద్రగణం శ్రీనివాస్ కావడంతో సోమవారం ఈటల రాజేందర్ ఆయనకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.... కీసర, మేజర్‌న్యూస్ః

# తల్లిపాలతో బిడ్డకు శ్రేష్టం : కౌన్సిలర్ పద్మశివయ్యగౌడ్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(అగస్టు 05): తల్లి పాలు బిడ్డకు శ్రేష్టమని కౌన్సిలర్ కొప్పు పద్మశివయ్యగౌడ్ అన్నారు. సోమవారం తుక్కుగూడ మున్సిపాలిటీ ఇమాంగూడలో సిడిపివో శాంతిశ్రీ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా 6 నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రతి పురిట్టి బిడ్డకు అందించే మొదటి పౌష్టికాహారం ముర్రుపాలేనని అన్నారు. పుట్టిన గంటలోపు బిడ్డకు ముర్రుపాలు పట్టాలని, ఆరునెలల వరకు కేవలం తల్లి పాలు మాత్రమే పట్టించాలని తద్వారా బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. తల్లి పాలతో బిడ్డకు తొలి ఆహారం .బిడ్డ ఆరోగ్యంగా ఎదగడానికి తల్లి పాలే ముఖ్యమని అన్నారు. తల్లి పాల వినియోగం వల్ల బిడ్డకు ఎన్నో రకాల ఉపయోగాలున్నాయని తెలిపారు. ముర్రుపాలు త్రాగడం వలన గుండె బబ్బులు,క్యాన్సర్, శ్వాసకోస,వంటి ఎలర్జీ వ్యాధులను ఎదురుక్కోనే శక్తి బిడ్డకు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రేమల,విద్యావతి,అనిత మహిళాలు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ ఫీజు రియంబస్మేంట్ వెంటనే విడుదల చేయ్యాలి





శంషాబాద్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 05) : తెలంగాణ రాష్ట్ర భారతీయ విద్యర్థి పరిషత్ పిలుపు మురకు శంషాబాద్ నగరంలో ఏబీవీపీ ఆద్వర్యంలో విధ్యార్ధులకు పెండింగులో వున్న స్కాలర్‌షిప్పులు, ఫీజురియంబస్మేంటును వెంటనే విడుదల చెయ్యాలని ర్యాలీ నిర్వహించి తెలంగాణ ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర జాయింట్ సెకరెటరీ పృధ్వీతేజ మాట్లాడుతు... పెండింగులో వున్న7వేల కోట్ల ఫీజు రియంబస్మేంట్, స్కాలర్‌షిప్పులు వెంటనే విడుదల చేయ్యాలి తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రలో విధ్యావ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేస్తుంది రాబోయే రోజుల్లో ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఫీజు నియంత్రణ చట్టం అమలు చేసి ఫీజుల దోపిడీ అరికట్టాలన్నారు. విధ్యాహక్కు చట్టం ప్రకారం పేదలకు ప్రైవేటు పాఠశాలల్లో 25 సీట్లు కేటాయించాలన్నారు. గురుకుల, రెసిడెన్సియల్, పాఠశాలలకు, కళాశాలలకు పక్కా భవనాలు నిర్మించి నాణ్యమైన భోజనం, మౌళి వసతులు కల్పించాలన్నారు. ప్రైవేటు, కార్పోరేట్ కళాశాలల చేరికలు ఆన్లైన్లో నిర్వహించాలని డిమాండ్ చేశారు. విధ్యార్ధుల కోసం ఏబీవీపీ ఎంతకైనా పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ జిల్లా కన్వీనర్ మహేష్, ఆండియా కళామంచ్ కో కన్వీనర్ మణికంత, రాష్ట్ర కోకన్వీనర్ ప్రదీప్, కార్యవర్గ సభ్యులు నిఖిల్, నగర కార్యదర్శి చరణ్, భరత్, శివ, పవన్, తిరుపతి, అఖిల్, మనీష, సాయి, పవన్, విజయ్, దినేష్, చందు, వినయ్, మేగనా, ప్రీతి, అనూష, భార్గవ్, తిదితర విధ్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# మాజీ మార్కెట్‌కమిటి చైర్మన్ నారాయణరెడ్డికి మాతృవియోగం

★మృతదేహానికి నివాళులర్పించి మాజీ చైర్మన్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, వివిధ పార్టీల నాయకులు





నందిగామ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 05): నందిగామ మండల కేంద్రానికి చెందిన షాద్‌నగర్ వ్యవసాయ మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి తల్లి తిరుమలమ్మ (103) మృతి చెందారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఎమ్మెల్సీ ఎన్. నవీన్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎంపి డాక్టర్ మంద జగన్నాథం, మాజీ ఎమ్మెల్యేలు అంజయ్యయాదవ్, చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ నరేందర్, ఉమ్మడి మండలాల మాజీ ఎంపిపి శివశంకర్‌గౌడ్, కేశంపేట మాజీ ఎంపిపి రవీందర్‌యాదవ్‌తో పాటు వివిధ పార్టీల నాయకులు తిరుమలమ్మ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏఎంసి మాజీ చైర్మన్ నారాయణరెడ్డి, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పరామర్శించిన వారిలో మెకగూడ మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిడి జనార్దన్‌రెడ్డి, మాజీ ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ, చంద్రపాల్ రెడ్డి, నీలమ్మ, నాయకులు జిల్లెల్ల జనార్దన్ రెడ్డి, జిల్లెల్ల బాల్‌రెడ్డి, జంగా నర్సింహులు, తుమ్మల నర్సింహులు, పలువురు న్యాయవాదులు, స్థానిక నాయకులు తదితరులున్నారు.

# ప్రభుత్వ భూమిని ఆక్రమించి రోడ్డు వేసిన జేకన్వేన్షన్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలి : సీపీఎం

అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (ఆగస్టు-05) : అబ్దుల్లాపూర్‌మెట్ మండలం తట్టిఅన్నారం రెవెన్యూ పరిధి సర్వే నెంబర్ 73లోని ప్రభుత్వ భూమిని ఆక్రమించి అక్రమంగా రోడ్డు వేసుకున్న జేకన్వేన్షన్ యాజమాన్యం పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సీపీఎం అబ్దుల్లాపూర్‌మెట్ మండల కార్యదర్శి ఏర్పుల నర్సింహా ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు సోమవారం తహశీల్దార్ రవీంద్రనాథ్ దత్తుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నర్సింహా మాట్లాడుతూ తట్టిఅన్నారంలోఈ మద్యకాలంలో జేకన్వేన్షన్ ఫంక్షన్‌హాల్ నిర్మాణం చేపట్టారు. అయితే ఈ ఫంక్షన్‌హాల్‌కు వెళ్లేందుకు దారి లేకపోవడంతో పక్కనే ఉన్న ప్రభుత్వ భూమి సర్వే నుంబర్ 73 లోంచి రోడ్డు వేసుకునేందుకు సదరు యాజమాన్యం ఇస్మా యాక్ట్ ద్వారా అనుమతులు తెచ్చుకుని రోడ్డు వేసుకున్నారు. ఈ కన్వేన్షన్‌కు సమీపంలో తాజాగా ఏసీఈ కన్‌స్ట్రక్షన్ వారు వెంచర్‌ను ఏర్పాటు చేస్తున్నారు. వీరి వెంచర్‌కు కూడ ఇమార్గమే ఏకైక దారి కావడంతో జేకన్వేన్షన్ యాజమాన్యం సదరు ఏసీఈ కన్‌స్ట్రక్షన్ వద్ద నుంచి డబ్బులు తీసుకొని దారిని ఇవ్వడం జరిగిందని అన్నారు. పేదవాడు 60 గజాల్లో గుడిసె వేస్తే క్షణాల్లో వాలిపోయే అధికారులు బడా బాబులు ఎకరాల కొద్ది కబ్జా చేస్తున్న ఎందుకు చర్యలు తీసుకోరన్నారు. ప్రభుత్వ భూములు రియల్టర్ల చేతుల్లో అన్యాక్రాంతం అవుతున్న రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. పేదల విషయంలో కర్కశత్వం ప్రదర్శించే అధికారులు పెద్దల విషయంలో ఎందుకు నిమ్మకు నీరెత్తినట్లు ఉంటారని ఆయన ప్రశ్నించారు. మండల పరిధి గ్రామాల్లో రియల్టర్ల చేతుల్లో కబ్జాలకు గురై వెంచర్లుగా మారుతున్న ప్రభుత్వ భూములను గుర్తించి వెంటనే కబ్జాదారుల పై క్రిమినల్ కేసులు నమోదు చేసి ప్రభుత్వ భూములను కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో తహశీల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. సీపీఎం నాయకులు వరకాల ముత్యాలు, గుండె శివకుమార్ పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం పచ్చదనంపై ప్రజలలో అవగాహన కల్పించాలి

★బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( ఆగస్టు 05): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సోమవారం నిర్వహించిన ర్యాలీలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... అధికారులు ప్రజాప్రతినిధులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం పై ప్రజలకు సంపూర్ణ అవగాహన కల్పించాలని పిలుపు ఇచ్చారు. పరిసరాల పరిశుభ్రత అనేది ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలని, తాగునీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, సీజనల్ వ్యాధులపై ప్రజలను అప్రమత్తంగా ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ జీ. రఘు, డి ఈ జ్యోతి రెడ్డి, కార్పొరేటర్లు గూడెపు ఇంద్రసేన,వంగేటి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేషన్ కార్పొరేటర్లు కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్దలతో జల్ పల్లి గ్రామంలో బోనాల ఉత్సవాలు





జల్ పల్లి, మేజర్ న్యూస్ (అగస్ట్ 05):ఆషాడ మాస బోనాల సందర్భంగా ఆదివారం జల్ పల్లి గ్రామంలో బోనాల ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామానికి చెందిన యువకులు,పెద్దలు మహిళలతో కలిసి పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించి,అమ్మవార్లకు బోనాలు సమర్పించి,మొక్కులు తీర్చుకున్నారు. కౌన్సిలర్ బుడుమల యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల ఉత్సవాలలో పోతురాజుల విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి. గ్రామంలో జరిగిన బోనాల ఉత్సవాలలో జల్ పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్, 17వ వార్డు కౌన్సిలర్ ప్రశాంతి శ్రీధర్ గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ బుడుమల యాదగిరి మాట్లాడుతూ. ఆషాడ మాస బోనాల సందర్భంగా ఆషాడ మాస చివరి ఆదివారం జల్ పల్లి గ్రామంలో బోనాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. గ్రామంలో బోనాల పండుగను కుల మతాలకతీతంగా గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున నిర్వహిస్తూ,అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి, మొక్కులు తీర్చుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నవీన్ గౌడ్, శ్రీనివాస్,శివకుమార్ గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# మానసిక స్థితి సరిగ్గా లేని యువకుడు అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ ఆగస్ట్ (05):మానసిక స్థితి సరిగ్గా లేని యువకుడు అదృశ్యమైన సంఘటన పహాడి షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. బాలాపూర్ మండలం,జల్ పల్లి గ్రామంలో నివసిస్తున్న 35 సంవత్సరాల గండం గోపాల్ 4 నెలల క్రితం నారాయణపేట జిల్లా, మరికల్ మండలం,చిత్తనూరు గ్రామం నుండి అతని కుటుంబ సభ్యులతో కలిసి జల్ పల్లి గ్రామానికి వచ్చి తాపీ పని చేస్తూ,వెంకటేష్ ఇంట్లో నివాసం ఉంటున్నారు. అతని పెద్దకొడుకు గండం భాను ప్రసాద్ వయస్సు 17సంవత్సరాలు. అతని మానసిక స్థితి సరిగ్గా లేని కారణంగా,మాట్లాడలేకపోవడంతో ఇంట్లోనే ఉంటున్నాడు. ఈ నెల 4న మధ్యాహ్నం 1గంటలకు అతని కొడుకు ఇంటి బయట కూర్చున్నాడు. ఆ సమయంలో అతని భార్య ఇంట్లో పని చేస్తుంది. ఆ సమయంలో అతని పెద్ద కుమారుడు భాను ప్రసాద్ ఇంట్లో ఎవరికీ చెప్పకుండా ఇంటి నుండి బయటికి వెళ్లి తిరిగి రాలేదు. తన కొడుకు గురించి చుట్టుపక్కల ప్రాంతాల బంధువుల వద్ద వెతికిన ఫలించలేదు. తప్పుపోయిన తన కొడుకు భాను ప్రసాద్ ఇంటి నుండి బయలుదేరే సమయంలో నల్ల చొక్కా, యాష్ కలర్ ప్యాంట్ ధరించాడని, గండం గోపాల్ పహాడి షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# స్వచ్ఛదనం- పచ్చదనం పెంపుకు ప్రతి ఒక్కరు కృషిచేయాలి

## ★మాలెపల్లిలో వ్యక్తిగత పరిశుభ్రత, అంటువ్యాధుల నివారణపై గ్రామస్థులకు అవగాహన



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (ఆగస్టు 05): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమనగల్లు మండలం మాలెపల్లి గ్రామపంచాయతి ప్రత్యేక అధికారి శివకృష్ణ, పంచాయతి కార్యదర్శి ఇందిర కోరారు. గ్రామప్రజలంతా సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా వుంటూ తమ ఇండ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వారు పేర్కొన్నారు. ఆమనగల్లు మండలం మాలె పల్లి గ్రామంలో సోమవారం పంచాయతి కార్యదర్శి ఇందిర ఆధ్వర్యంలో స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామపంచాయతి ప్రత్యేక అధికారి శివకృష్ణ, వివిధ శాఖల ఉద్యోగులు, గ్రామస్థులు హాజరయ్యారు. ఈసందర్భంగా గ్రామంలో స్వచ్ఛదనం, పచ్చదనం పెంపుకు చేపట్టాల్సిన చర్యలతో పాటు వీధి కుక్కల నివారణ, అంటువ్యాధులు ధరిచేరకుండ తీసకోవాల్సిన జాగ్రత్తలను ప్రత్యేక అధికారి, పంచాయతి కార్యదర్శి గ్రామస్థులకు వివరించారు. అనంతరం గ్రామంలోని రహదారుల వెంట, ఖాళీ ప్రదేశాల్లో వివిధ రకాల మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సిసి రాములు, విఓఏ రాములు, అటవిశాఖ ఉద్యోగి రవికుమార్, ఉపాధిహామి ఫిల్డ్ అసిస్టెంట్ వినోద్‌రెడ్డి, పాశాల ప్రధానోపాధ్యాయులు రామచందర్, ఆశా కార్యకర్త వరలక్ష్మి, ఉపాధిహామి సీనియర్ మేట్ మహేష్, విఓఏ సెక్రెటరీ చెన్నమ్మ, మాజీ వార్డు సభ్యులు, మహిళ సమాఖ్య సభ్యురాండ్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 1994 -95 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## ★ ఘనంగా ఉపాధ్యాయులను సత్కరించిన పూర్వ విద్యార్థులు



బాలాపూర్ మేజర్ న్యూస్( ఆగస్టు 05): మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ వి ఎస్ ఆర్ గార్డెన్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం ఘనంగా నిర్వహించారు. నిర్వహించిన కార్యక్రమంలో ఆనాటి ఉపాధ్యాయులతో పాటు ప్రస్తుతం పాఠశాలలో పనిచేస్తున్న ఇతర ఉపాధ్యాయులు సైతం వారిని ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ... తరగతి గదిలో చేసిన చిలిపి, ఉపాధ్యాయులు విద్యార్థి మధ్య ఉన్న స్నేహాన్ని గుర్తు చేసుకున్నారు. గతాన్ని మెమరీ వేసుకొని ఆనందంతో ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. గత ఉపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, భూపాల్ రెడ్డి, నరసింహ చారి, ప్రస్తుత ప్రధాన ఉపాధ్యాయులు సత్తయ్య, పూర్వ విద్యార్థులు ఆర్ బ్రహ్మానందరెడ్డి, కే.మహిపాల్ రెడ్డి, డి యాదయ్య, సిహెచ్. ప్రేమ్ కుమార్, బి. జగన్, వై. బిక్షపతి, సిహెచ్. మంజుల, కే.జ్యోతి అమరావతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అసైన్మెంట్ భూములను ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం : ఆర్డిఓ అనంతరెడ్డి

- కిషన్ పల్లిలో కబ్జా చేసిన భూమిని స్మశాన వాటిక కోసం కేటాయించండి
- ఆర్డీవోకు ఎమ్మార్పీఎస్ నాయకులు వినతి పత్రం అందజేత



యాచారం మేజర్ న్యూస్ (ఆగస్టు 05): మండల పరిధిలో కిషన్ పల్లి లో సర్వే 703 లో 0-32 గుంటల భూమిని స్మశాన వాటిక కోసం కేటాయించాలని ఇబ్రహీంపట్నం ఆర్డిఓ అనంతరెడ్డికి పి హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ళ జంగయ్య, ఎం ఎస్ పి మండల అధ్యక్షుడు బోడా ముత్యాలు, వినతి పత్రం అందజేశారు. సోమవారం అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ... ప్రభుత్వ అసైన్మెంట్ భూములను ఎవరైనా కబ్జాకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కిషన్ పల్లిలో కబ్జాకు గురైన ఏళ్ల యాదిరెడ్డి, ఏళ్ల కృష్ణారెడ్డి పై చర్యలు తీసుకోవాలని యాచారం తాసిల్దార్ కు ఫోన్ ద్వారా ఆర్డీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కంబాలపల్లి సాయిలు, అలంపల్లి వెంటటయ్య, జాపాల రాములు, ముదిగొండ రాంచంద్రి. తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం - పచ్చదనం పెంపుకు ప్రతి ఒక్కరు కృషిచేయాలి

## ★మాడ్గుల, అందుగుల గ్రామాలలో అధికారులు, ఉద్యోగులు, ప్రజలు, విద్యార్థులతో కలిసి ర్యాలీలు




మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 05): తెలంగాణ ప్రభుత్వం అమలుచేస్తున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని సోమవారం మాడ్గుల మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అందుగుల గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వివిధ శాఖల అధికారులు, పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు , స్థానిక నాయకులు పచ్చదం పెంపు ఆవశ్యకతను వివరిస్తూ ర్యాలీలు నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపిడిఓ పద్మావతి, ఎంఇఓ సర్దార్‌నాయక్‌లు మాట్లాడుతూ స్వచ్ఛదనం - పచ్చదనం పెంపుకు ప్రతి ఒక్కరు కృషిచేసి ప్రభుత్వ లక్ష్యంలో భాగస్తులు కావాలని కోరారు. అనంతరం మాడ్గుల ప్రధాన కూడలిలో మానవహారం నిర్వహించారు. మాడ్గులలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపిఓ వేజన్న, ఎస్సీబాలుర వసతిగృహ వార్డెన్ మసున జానయ్య, బిసి బాలుర వసతిగృహ వార్డెన్ శ్రీనివాస్, స్థానిక నాయకులు, పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. అదే విధంగా అందుగుల లో నిర్వహించిన కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ అందుగుల జయలక్ష్మిరాజు, పంచాయతీ సెక్రెటరీ వెంకటేష్ ఫీల్డ్ అసిస్టెంట్ నిరంజన్, జడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మణమూర్తి, ఉపాధ్యాయులు , విద్యార్థులు, అంగన్‌వాడి టీచర్ సైదమ్మ వివోఏ తదితరులు పాల్గొన్నారు.

# పహాడీ షరీఫ్‌లో ఘనంగా బోనాల ఉత్సవాలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్ట్ 05):బాలాపూర్ మండలంలోని పహాడీ షరీఫ్ గ్రామంలో ఆదివారం ఆషాడ మాస బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.గ్రామంలోని ఆలయాలను రంగురంగులతో అందంగా తీర్చిదిద్ది,విద్యుత్ దీపాలతో అలంకరించారు. గ్రామంలోని గ్రామదేవతలకు మహిళలు నీళ్లు పోసి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం యువతులు,మహిళలు బోనాలతో గ్రామంలో ఊరేగింపుగా బయలుదేరి మేళతాళాలు,డప్పు చప్పుళ్ల మధ్య శివసత్తుల పూనకాలతో అమ్మవారికి బోనాలు సమర్పించారు.బోనాల వేడుకలలో కౌన్సిలర్ పుష్పమ్మ, పందెం కొండల్ యాదవ్ కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారికి బోనాలు సమర్పించి,మొక్కులు తీర్చుకున్నారు.

# బాలకిష్టయ్యకు కాంగ్రెస్ నాయకుల ఘన నివాళి



మాడ్గుల, మేజర్ న్యూస్ (ఆగస్టు 05): మాడ్గుల మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాల వర్ధన్ తండ్రి బాలకష్టయ్య గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ ఇటీవలే మృతిచెందారు. ఈమేరకు సోమవారం ఓ ప్రైవేట్ ఫంక్షన్‌హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో మాడ్గుల మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్యగౌడ్, సుద్ధపల్లి మాజీ సర్పంచ్ గ్యార నర్సింహ్మ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూధిని శరత్‌రెడ్డి, ఉపాధ్యాయ సంఘం నేత పులికంటి లక్ష్మయ్య స్థానిక నాయకులతో కలిసి బాలకిష్టయ్య చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం బాలవర్ధన్‌ను, కుటుంబీకులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును తొలగించడం వెంటనే విరమించుకోవాలి

## ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు వీరబొమ్మల శ్రీనివాస్ గుప్తా



యాచారం మేజర్ న్యూస్ (ఆగస్టు 05) : తెలంగాణ అసెంబ్లీ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును తొలగించడం వెంటనే విరమించుకోవాలని ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు వీరబొమ్మల శ్రీనివాస గుప్తా డిమాండ్ చేశారు. సోమవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సురవరం ప్రతాపరెడ్డి తెలంగాణకు చేసిన సేవలు చిరస్మరణీయం, ఆయన పేరును తొలగించడం సబాపుగదని ముఖ్యమంత్రిని వ్యతిరేకించారు. ఆయన పేరు తీసివేయడం సురవరం ప్రతాప్ రెడ్డి ని అవమానపరిచినట్లుగానే భావిస్తున్నామని తెలిపారు. లివారి పేరును వేరే ప్రాజెక్టుకు పెట్టడం సము చితం, ఆయన పేరు కొత్త ప్రాజెక్టు నిర్మించి పేరును ప్రతిపాదించాలని ఆయన కోరారు. లేనిచో ఆర్యవైశ్యులందరూ సంఘటితమై ముఖ్యమంత్రి ఆలోచన విరమించుకోకపోతే ఉద్యమాలను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

# ఇద్దరి పిల్లలతో సహ తల్లి అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్ట్05):ఇద్దరు పిల్లలతో సహ తల్లి అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.రంగారెడ్డి జిల్లా, బాలాపూర్ మండలం, జల్ పల్లి మున్సిపల్,శ్రీరామ కాలనీ బస్ స్టాప్ దగ్గర నివసిస్తున్న రాజు వర్మ వయస్సు(37) 14 సంవత్సరాల క్రితం, సునీత(30) తో పెద్దల సమక్షంలో వివాహం జరిగింది. వారికి ఒక కుమార్తె పరి 9 సంవత్సరాలు,రాజ్ 7సంవత్సరాల కుమారుడు ఉన్నారు. గత ఏడాదికాలంగా వైవాహిక సమస్యల కారణంగా విడివిడిగా జీవిస్తున్నారు.ఒక నెల క్రితం వారిద్దరూ అవగాహన కోసం సహజీవనం చేశారు.రాజు వర్మ అతని కుటుంబాన్ని స్వస్థలమైన ఉత్తరప్రదేశ్ నుండి శ్రీరామ కాలనీకి తీసుకువచ్చాడు. ఈనెల 3న ఉదయం 9 గంటలకు రాజు వర్మ తన పనికి వెళ్లి సాయంత్రం 6:30 గంటలకు తిరిగి వచ్చి చూడగా, అతని భార్య పిల్లలు ఇంట్లో కనిపించలేదు. దీంతో అతను చుట్టుపక్కల ప్రాంతాల బంధువుల వద్ద వెతికిన ఫలితం లేకపోయింది. కావున తగు చర్యలు తీసుకోవాలని రాజు వర్మ పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఐసిడిఎస్ సిడిపిఓగా బాధ్యతలు చేపట్టిన శాంతిరేఖ



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (ఆగస్టు 05):ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ సర్వీస్ (ఐసిడిఎస్) ఆమనగల్లు నూతన సిడిపిఓగా ఎల్. శాంతిరేఖ సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ సిడిపిఓగా బాధ్యతలు నిర్వర్తించిన రోజా బదిలీపై వెళ్ళగా ఆమె స్థానంలో శాంతిరేఖ మహబూబ్‌నగర్ రూరల్ సిడిపిఓగా పనిచేస్తూ ఆమనగల్లుకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆమనగల్లు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల్ మండలాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల పనితీరును మెరుగుపర్చి బాలింతలు, గర్భిణీలు, చిన్నారులకు ప్రభుత్వ పథకాలను సక్రమంగా అందించేలా చూస్తానని తెలిపారు.

# ఎంజీఐటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ కట్టెకోట కాశీనాథ్‌కు డాక్టరేట్



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 05) : మహాత్మాగాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కాలేజీలో ఇంగ్లీష్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ కట్టెకోట కాశీనాథ్‌కు తమిళనాడులోని వేలూరు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేశారు. ఆన్‌లైన్ విద్య, తెలంగాణలోని ఎంపిక చేసిన జిల్లాలలోని ఆంగ్ల మాధ్యమిక స్థాయి ఉపాధ్యాయుల అభ్యాసాలు మరియు సవాళ్లు అనే అంశంపై ఆంగ్లంలో పరిశోధన గ్రంథాన్ని సమర్పించినందుకు గాను విట్ యూనివర్సిటీ ఛాన్సలర్ విశ్వనాథ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా కాశీనాథ్ మాట్లాడుతూ.. తనకు డాక్టరేట్ ప్రదానం చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. తన వంతుగా విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు వివరించారు. ఈ పరిశోధనను తన తల్లిదండ్రులు స్వర్గీయ కట్టెకోట జానకిదేవి, శ్రీనివాసరావులకు అంకితం చేశారు. ఈ మేరకు ఎంజీఐటీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి.చంద్రమోహన్‌రెడ్డి, డిపార్టుమెంట్ హెడ్ డాక్టర్ హరిలీలలు అభినందించారు.